

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
మంగళవారం | 14 నవంబర్ 2023 | www.navatelangana.com

14 నామినేషన్లు తిరస్కరణ

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపి గౌతమ్

2లో...



కళ్ల ముందు ఓటమితో తుమ్మల బెంబేలు

- ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

2లో...





పినపాకలో పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు

- పొంగులేటి, తుమ్మలకు ప్రజలే బుద్ధి చెప్పాలి
- గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపెడతా..
- లక్ష్మీపురం ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ -బూర్గంపాడు

పైలెట్ ప్రాజెక్టు కింద పినపాక నియోజకవర్గంలో దళిత బంధు పథకాన్ని అమలు చేసి చూపుతామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నారని, వారి కోసమే దళిత బంధు పథకాన్ని బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అభ్యర్థన మేరకు కాంతారావును గెలిపిస్తే ఈ నియోజకవర్గంలో దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా మారుస్తారని ఆయన అన్నారు. ఒకప్పుడు మన్యం ప్రాంతంలో ఆరోగ్య పరిస్థితులు బాగాలేక 'మంచం పట్టిన మన్యం' అంటూ వార్తాపత్రికలో ప్రముఖం గా వచ్చేవని, వాటిని నివారించేందుకు తాను నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేశానని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచిన తర్వాత తాను భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో పర్యటిస్తానని రాష్ట్ర బృందాన్ని కూడా తీసుకువస్తానని సిఎం హామీ నిచ్చారు.

మిగతా 3లో...


సభలో మాట్లాడుతున్న రేగా కాంతారావు




కాంగ్రెస్ వస్తే కరెంట్ 3 గంటలే

- మెచ్చా చాలా మంచి వ్యక్తి
- పేటలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం : సీఎం కేసీఆర్

నవతెలంగాణ-దమ్మపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చుడూ లేదు, చచ్చుడూ లేదు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అహంకారంతో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ స్పష్టం చేశారు. వందకు వంద శాతం బిఆర్‌యస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అశ్వారావుపేట బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపు ఖాయమని కెసిఆర్ తెలిపారు. సోమవారం దమ్మపేట మల్లారంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ధరణిని బంగాళాఖాతంలో కలపాలని అంటున్నారని ధరణి వలన యజమానికి తప్ప వేరెవ్వరికీ భూమిని మార్చే అధికారంలేదని ధరణి ఉండటం వల్లనే రైతులకు రైతు బంధు ముందుగా వారి వారి ఎకౌంట్లలోకి జమ అవుతుందని కాంగ్రెస్ పార్టీ రైతుల యెడల బాధ్యత లేకుండా మాట్లాడుతుందని

మిగతా 3లో...



పాలేరులో ఎర్రజెండా ఎగరేస్తాం..

- ధన బలానికి జనబలానికి మధ్య పోటీ
- రంగులు మార్చే రాజకీయాలను చిత్తుగా ఓడించాలి
- జనం కోసం నికరంగా నిలిచే వారిని గెలిపించాలి
- ఖాయం సీపీఐ(ఎం) పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-నేలకొండపల్లి/ కూసుమంచి

ఈనెల 30న పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో ధన బలానికి జన బలానికి మధ్య పోటీ జరుగుతుందని ఈ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమని సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. సోమవారం నేలకొండపల్లి మండలం మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, చెన్నారం, కొత్తూరు, మంగ్రాజుపల్లి, కూసుమంచి మండలం పాలేరు, నాయకన్ గూడెం, భగద్వీడు, బికారి తండా, ఈశ్వర మాదారం, రాజుపేట బజారు, రాజుపేట, పెరకసింగారం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఆయా గ్రామాల్లో విస్తృతంగా జరిగిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, మంగళహారతులు, పూలమాలలతో తమ్మినేనికి జనం నీరాజనం పలికారు. ఆయా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో బూర్జువా పార్టీలు భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా, ప్రజాస్వామ్య విలువలను మంట కలిసేలా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్

మిగతా 3లో...



నవతెలంగాణ
02
ఖమ్మం
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

కళ్ల ముందు ఓటమితో తుమ్మల బెంబేలు

- అధర్మవాది.. స్థానికేతరుడు తుమ్మలను ఓడించాలి
- కరెక్ట్ ఫార్మాట్‌లో ఉంది కాబట్టే నా నామినేషన్ ఆమోదం
- ఎన్నికల అధికారులు నా చుట్టాలు కాదు
- ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

"నామినేషన్ రిజెక్ట్ చేస్తే రిటర్నింగ్ అఫీసర్ మంచోడా..? లేకపోతే రిటర్నింగ్ ఆఫీసర్ చెడ్డోడా..రిటర్నింగ్ ఆఫీసర్‌తోపాటు ఎలక్షన్ కమిషన్ అధికారులు కూడా అక్కడే ఉన్నారు. వాళ్లేమన్న నా చుట్టాలా..? నా నామినేషన్ సరిగా లేకపోతే స్క్రూటినీలోగా ఫుల్‌ఫిల్ చేయండని సోమవారం ఉదయం 10.30 గంటలలోగా నాకు నోటీసులు ఇస్తారు. రిటర్నింగ్ ఆఫీసర్ నుంచి నాకు ఎలాంటి సమాచారం రాలేదు... అన్నీ సక్రమంగా ఉన్నాయి కాబట్టే నా నామినేషన్ ఆమోదం పొందిందని" ఖమ్మం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ వేసిన రోజే వివరాలన్నీ సక్రమంగా ఉన్నాయని, ఎక్నాలెడ్జ్‌మెంట్ కార్డు కూడా ఇచ్చారని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ స్క్రూటినీ సందర్భంగా కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చిందని, దీని ప్రకారం 10 గంటల నుంచి నామినేషన్ స్క్రూటినీ ఉంటుందన్నారు. ఈలోగా అఫిడవిట్‌లో ఏదైనా తప్పు ఉంటే సరిచేసుకుని ఉదయం 10.45లోగా రిటర్నింగ్ ఆఫీసర్‌కు అందజేయాలన్నారు. 10.45లోగా నామినేషన్‌లో ఎలాంటి తప్పులు ఉన్నట్లు వాళ్లు నోటీసులు ఇవ్వలేదన్నారు. నామినేషన్‌కు అన్ని అర్హతలు ఉండటం వల్లే ఆర్వో నుంచి రిప్లై కూడా వచ్చిందని తెలిపారు. తుమ్మల నాగేశ్వరరావు ఇంత అనుభవం ఉన్న వ్యక్తి ఆయనకు సలహా ఎవరు ఇచ్చారో తెలియదు కాని.. ఎలక్షన్ కమిషన్ ఫార్మెట్‌లో నేను అఫిడవిట్ ఇవ్వలేదని ఆయన చేసిన ఆరోపణలు సుద్ద తప్పు అన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్‌ను బెదిరిస్తూ ప్రెస్‌మీట్‌లు పెట్టి ఎలక్షన్ కమిషన్ మీద, నా మీద బురద చల్లుతానంటే కుదరదన్నారు. 2014లో నా మీద ఓడిపోయిన తర్వాత తుమ్మల నా ఎన్నిక చెల్లదంటూ హైకోర్టుకు వెళ్లి ఓడిపోయారని ప్రస్తావించారు. గత ఎన్నికల్లో పాలేరులో పోటీ చేసినప్పుడు కూడా నాటి ఆయన ప్రత్యర్థి ఉపేందర్‌రెడ్డిపై కూడా ఇలాగే చేసి నామినేషన్ స్క్రూటినీలో లేపాలని ప్రయత్నించారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నాయకులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అజయ్ నామినేషన్‌పై తుమ్మల అభ్యంతరం

ఎన్నికల అధికారులకు ఫిర్యాదు

ఆర్వో ఆదర్శ్ సురభి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ నామినేషన్‌పై కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం నామినేషన్ల స్క్రూట్‌ని జరుగుతుండగా అజయ్‌కుమార్ నిబంధనలు పాటించకుండా నామినేషన్ ఫైల్ చేసినట్లు తుమ్మల రిటర్నింగ్ ఆఫీసర్‌తో పాటు ఎన్నికల అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ అంశాలను వివరిస్తూ తుమ్మల మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఫార్మాట్‌లో కాకుండా బీఅర్ఎస్ అభ్యర్థి మార్చి ఇచ్చారని ఆరోపించారు. డిపెండెంట్ కాలమ్ లో ఎవ్వరూ లేకపోతే నిల్ / నాట్ అప్లికేబుల్ అని రాయాల్సి ఉంది అన్నారు. ఆ కాలంలోనూ పూర్తిచేసి ఇచ్చారని చెప్పారు. ఆర్.వో అయిన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి ఎన్నికల నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. జరిగిన సంఘటనపై న్యాయపోరాటంతో పాటు ఆర్వోపై కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు తుమ్మల తెలిపారు.



చింతకాని ఎంపీపీ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-చింతకాని

చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య బిఆర్ఎస్ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీపీ పూర్ణయ్యకి పార్టీ కండువా కప్పి భట్టి విక్రమార్క సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు మడుపల్లి భాస్కర్, నారాపోగు వెంకటేశ్వర్లు, ఆళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి ఎంపీపీ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నేలకొండపల్లి

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న కారణంగా నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్యను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తెలిపారు. సోమవారం ఉదయం ఆమెను పార్టీ నుంచి జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ సస్పెండ్ చేస్తున్నట్లు లేఖ రూపంలో ప్రకటించారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ దంపతులు కొద్దిసేపటి తర్వాత కాంగ్రెస్ పార్టీ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ నుండి ఎంపీపీని సస్పెండ్ చేయడంపై ఆమె భర్త శ్రీనివాసరావు వివరణ కోరగా తమను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడంతో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు.

14 నామినేషన్లు తిరస్కరణ

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియలో భాగంగా 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14 మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాత్రికేయులతో నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి సోమవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ సోమవారం నిర్వహించామని తెలిపారు. ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 147 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా స్క్రూటినీలో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని వివరించారు. 133 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించినట్లు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో 36 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని వివరించారు. పాలేరు నియోజకవర్గంలో 40 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఇద్దరి నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. మధిర నియోజకవర్గంలో 17 మంది అభ్యర్థులవి చెల్లుబాటు కాగా, ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించామన్నారు. వైరా నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఒక అభ్యర్థి తిరస్కరణకు గురయ్యారని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 25 మంది అభ్యర్థుల నామపత్రాలు చెల్లుబాటు కాగా, ముగ్గురి నామినేషన్ తిరస్కరించామని అన్నారు. ఈ నెల 15 వరకు అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఉంటుందని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు విత్ డ్రా చేసుకోవచ్చున్నారు.

మధిర గడ్డపై ఎర్రజెండా గెలుపు ఖాయం

- మల్లు భట్టి, లింగాల కమల్‌రాజు పదవుల కోసం పాకులాట
- అవకాశవాద రాజకీయాలకు చోటు లేదు
- అభివృద్ధికి నోచుకోని మధిర
- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-ముదిగొండ



రామన్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర గడ్డపై ఎర్రజెండా గెలవడం ఖాయమని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి చిరుమర్రిలో జరిగిన సభలో పోతినేని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సిపిఐ(ఎం) ఎమ్మెల్యేలుగా గెలిచిన బోడెపూడి వెంకటేశ్వరరావు,కట్ట వెంకటనరసయ్య హయాంలోనే మధిర అభివృద్ధి జరిగిందన్నారు. పదవులు,అధికారం కోసం పాకులాడే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలన్నారు.జన సమస్యలపై నిత్యం పోరాడే ఉద్యమ నాయకులను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యలతోపాటు, పల్లెలు అభివృద్ధివుతాయన్నారు.అవకాశవాదం అభివృద్ధి పట్టని నాయకులను చిత్తుగా ఓడించి సుత్తి కొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి పాలడుగు భాస్కర్ ను గెలిపించాలన్నారు.అవకాశవాద రాజకీయాల కోసం పార్టీలు మార్చే లింగాల కమల్ రాజును,మధిరలో మూడుసార్లు గెలిచి ఉన్నత పదవులు అనుభవిస్తూ, సొంత ప్రయోజనాల కోసం మధిర నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచిన మల్లు భట్టిని ఓడించి సిపిఐ(ఎం) అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు మధిర నియోజకవర్గంలో ఉన్న రోడ్లను చూస్తే భట్టి చేసిన అభివృద్ధి కనపడుతుందన్నారు.చిరుమర్రి గ్రామం చైతన్యానికి ప్రతికని, ఆదర్శ గ్రామమని ఎర్ర జెండాకు తిరుగులేదని పోతినేని స్పష్టం చేశారు. సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక అవుతానన్నారు. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.బూర్జువ పార్టీల నాయకులను ఓడించి ప్రజానాయకులను గెలిపించాలన్నారు. బారాస,కాంగ్రెస్ పార్టీల నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, కోలేటి ఉపేందర్, వై రవికుమార్, టిఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, పయ్యావుల ప్రభావతి, సామినేని రాంబాబు, బండి శేఖర్, మోర రామకృష్ణ, సామినేని మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా ఆదరించండి

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

నవతెలంగాణ-తల్లాడ

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యునిగా తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటానని ఆదరించండి అంటూ తల్లాడలో సోమవారం రాత్రి సత్తుపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ప్రచారం నిర్వహించారు. శాసనసభ్యునిగా 1000 కోట్ల రూపాయల నిధులు తీసుకుని వచ్చి సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. తెలంగాణ రాకముందు ఇన్ని పథకాలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఆర్. వీర మోహన్‌రెడ్డి, డి.వెంకట్ లాల్, డి.భద్రరాజు, జివిఆర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సండ్ర

కల్లూరు : ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కోసం పనిచేసే నన్ను గెలిపించండి అని బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. సోమవారం క్రాస్ రోడ్ నుండి చంద్రుపట్ల రోడ్డు వరకు ప్రతి ఇంటికి, షాపులకు వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాలెపు రామారావు, రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, డిసిసిబి డైరెక్టర్ బోబొలు లక్ష్మణరావు, పెడకంటి రామకృష్ణ, మేకల కృష్ణ, కొరకప్పు ప్రసాద్, సిహెచ్ కిరణ్, శీలం సత్యనారాయణరెడ్డి, పుసులూరు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

లింగగూడెంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

పెనుబల్లి : పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరారు. ఇటీవల లింగగూడెం గ్రామ టిఆర్ఎస్ నాయకుడు చీకటి రామారావు తుమ్మల ఆదేశాల మేరకు కాంగ్రెసులో చేరారు. తిరిగి చీకటి రామారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్‌లోకి చేరడంతో సండ్ర వెంకట వీరయ్య సోమవారం ఆ గ్రామానికి వచ్చి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, కనగాల వెంకట్రావు, కనగాల సురేష్‌బాబు, తుమ్మలపల్లి లక్ష్మణరావు, వడ్లమూడి కృష్ణయ్య, అప్పయ్య, ఏటుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి రమేష్, తెల్లం సురేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి పలు కుటుంబాలు చేరిక

కల్లూరు : మండలంలోని పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన పలువురు ముస్లిం యువకులు సోమవారం



సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాలెపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో ఎర్రజెండా ఎగరేస్తాం...

మొదటి పేజీ తరువాయి

శక్తులు రాజకీయాలలో చేరి కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. స్వార్థ యోజనాల కోసం అధికార దాహంతో పూటకో పార్టీ మారుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులు చట్టసభలకు వెళ్లడంతో పేదల సమస్యలు పట్టింపు లేదన్నారు. అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై గల మెత్తని వారిని, అవకాశవాదం డబ్బు మదం అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు.

పాలేరు ఎన్నికల్లో అవకాశవాద, కార్పొరేట్ వ్యక్తులు పోటీ చేస్తున్నారని, వారు గతంలో ఏ పార్టీలో ఉన్నారో, నేడు ఏ పార్టీ తరపున పోటీ చేస్తున్నారో, రేపు మరే పార్టీలోకి చేరుతారో చెప్పుకోలేని, నమ్మకం లేని పరిస్థితుల్లో వారు ఉన్నారన్నారు. జనం సమస్యలు మరచి నిద్రపోయే వ్యక్తులకు ఓటు అనే ఆయుధాన్ని ఇవ్వడం వల్ల ప్రయోజనం శూన్యమన్నారు. జనం వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలుస్తున్న తనకు ఓటు వేసి గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపిస్తానన్నారు. రాజకీయాలంటేనే పరిచయం లేని వ్యక్తి 2014లో సీపీఐ(ఎం) దయతో ఎంపీగా ఎన్నికై డబ్బు అహంకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ సీట్లను గెలిచి తీరుతానని శబదాలు చేసే వ్యక్తి, ముందు తన గెలుపు సంగతి ప్రశ్నార్థకంగా మారుతున్న విషయాన్ని గ్రహించుకోవాలన్నారు. పాలేరు ప్రజలు చాలా చైతన్యవంతమైన వారని నీ ఊసరవెల్లి రాజకీయాలను ఇక్కడ సాగనివ్వరన్నారు. 2004లో ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన ఫలితాల మాదిరిగా పాలేరులో రానున్న ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమన్నారు. రాష్ట్రంలో హంగు వస్తుందని బిజెపి కలలు కంటుందని జంపు జిలానీలతో అధికారం చేపడతామన్న ఆశలు నెరవేరవేరన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఇట్లాంటి జంపు జిలానీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీల విధానాలు, సిద్ధాంతాలపరంగా జనం కోసం చిన్ననాటి నుండి తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమించి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం నుంచి వచ్చి నికరంగా నిలబడుతూ జనం కోసం కలబడుతున్న తనకు ఓటు అనే ఆయుధం ఇవ్వడం ద్వారా పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం కార్పొరేట్ల పరం కాకుండా రక్షించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు అమరవీరుల సాక్షిగా టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఓడించి జనం కోసం నికరంగా నిలిచే తమ్మినేని వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తమ్మినేని ప్రతి ఓటరు మదిలో నిత్యం మెదిలే వ్యక్తి అన్నారు. ప్రజా సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగి జిల్లా సమగ్ర అభివద్ధికై ఐదు నెలలపాటు పాదయాత్రలు చేయడమే కాక దళిత వాడల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్రలు చేశారన్నారు. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరుతో డిజైన్ చేసి దాని సాధన కోసం



4000 కిలోమీటర్లకు పైగా సుదీర్ఘంగా పాదయాత్రలు చేసి ప్రజల మనసులను గెలుచుకున్నారన్నారు. పార్టీలను పక్కనపెట్టి తమ్మినేని పట్ల విశ్వాసంతో పాలేరులో ప్రజలు ఓట్లు వేసేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే పెళ్లిళ్ల పేరంటాలకు వెళ్లడం తప్ప తాను చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో గెలిచే అసెంబ్లీ స్థానాలలో మొట్టమొదటిది పాలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మి, ఇంటూరి అశోక్ పాల్గొన్నారు.

కూసుమంచి మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల ఇంచార్జీ బుగ్గవీటి సరళ, మాజీ జడ్పిటిసి ఎర్రబోయిన భారతి, మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మతరావు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, మూడు గన్య నాయక్, బాసు నాయక్, ఈశ్వరమాదారం కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, కంచర్ల జగన్మోహన్ రెడ్డి, గడ్డం మురళి పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే కారెంట్ 3 గంటలే..

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్‌రెడ్డి మాజీ టీపీసీసీ ప్రెసిడెంట్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైతులకు 24 గం॥లు కరెంటు ఇవ్వడం దండగని ప్రజా సొమ్మును రైతులకు ఇచ్చి కెసిఆర్ దుబారా చేస్తున్నారని వారు ఒకటికి 10 సార్లు చెప్పటమే కాకుండా రైతులకు 3 గం॥లు కరెంటు సరిపోతుందని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని తాను ఒక రైతునేనని కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు ఆగం కావద్దని 3 గం॥ల కరెంటు కావాలా? 24 గం॥ల ఉచిత కరెంటు కావాలా? ప్రజలే నిర్ణయించాలని రైతు బంధు కావాలా? ధరణి కావాలా ? ప్రజలు, రైతులు చర్చించాలని తెలిపారు.

విడిగా ఉన్న హైదరాబాద్ స్టేట్‌ను కాంగ్రెస్ పార్టీ బలవంతంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కలిపిందని లేకపోతే తెలంగాణ రాష్ట్రం ఏనాడో అభివృద్ధి చెందేదని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ 100 పడకల ఆసుపత్రి, డయాలసిస్ కేంద్రం సెంట్రల్ లైటింగ్ ఇప్పటికే రెండు పామాయిల్ ఫ్యాక్టరీలు మూడవ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉందని పదివేల కుటుంబాలకు 26 వేల ఎకరాల పోడుభూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందని, వారిపై ఉన్న కేసులు ఎత్తివేయడం జరిగిందని, వారికి సైతం రైతు బంధు ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. త్వరలో సీతారామా ప్రాజెక్టు పూర్తవుతుందని దీని ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. మెచ్చా నాగేశ్వరరావు చాలా మంచి వ్యక్తి అని హైదరాబాద్ వచ్చినా ఒకటి రెండు రోజులు మాత్రమే ఉంటారని మిగతా సమయం అంతా నియోజకవర్గంలో గడుపుతారని వివరించారు.

తాటి - మెచ్చా కలిస్తే అశ్వారావుపేటలో బిఆర్ఎస్ విజయం ఖాయమని 100కి 100 శాతం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని దానికోసం ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కెసిఆర్ కోరారు. తొలుత కేసీఆర్ సమక్షంలో తాటి వెంకటేశ్వర్లు, వగ్గెల పూజ, సున్నం నాగమణి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సభలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహనరావు, అశ్వారావుపేట బిఆర్‌యస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు, దమ్మపేట జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ సమన్వయకర్త దారాయుగంధర్, పర్వతనేని రామకృష్ణ, దొడ్డా రమేష్, యువజన నాయకుడు పైడి సాయికుమార్, ఐదు మండలాల జడ్పీటిసిలు, ఎంపిపిలు, పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

పినపాకలో పైలెట్ ప్రాజెక్టుగా..

మొదటి పేజీ తరువాయి

ఆ ఇద్దరికీ ప్రజలే బుద్ధి చెప్పాలి : పొంగులేటి, తుమ్మలపై మండిపడ్డ సీఎం కేసీఆర్



కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీటీసీ శ్రీలత

అహంకారంతో విర్రవీగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆ ఇద్దరు నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలని సీఎం కేసీఆర్ పరోక్షంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులపై మండిపడ్డారు. ప్రజలైన మీరు ఓట్లు వేసి గెలిపిస్తుంటే అసెంబ్లీ గేట్లు తాకనీనని.. ఎవరిని రానివ్వనని దురహంకారానికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు.ఈ ఆశీర్వాద సభకు పినపాక నియో జకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడవల్లి కృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, బూర్గంపాడు జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సొసైటీ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, పార్టీ యువజన విభాగ మండల అధ్యక్షుడు గోనెల నాని, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గిఫ్టెడ్ చిల్డ్రన్ కోకిరాల జాన్విక

మణుగూరుకు ఇండియా ఆఫ్ బుక్ రికార్డ్స్

మేధావుల ప్రశంసలు

అందుకుంటున్న యూకేజీ విద్యార్థి

నవతెలంగాణ-మణుగూరు

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనే సామెత అంత తేలికైనది కాదు, తల్లిదండ్రుల కృషి పట్టుదల వెలకట్టలేనిది. అయిన దాని వెనకాల ఎన్నో ఆటంకాలు ఉంటాయి. మన చుట్టూ ఉన్న పరిసరాలు రోజు వాడే వస్తువులు మన జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. నేటి ఆధునిక కాలంలో టెలివిజన్ సెల్ ఫోన్ మానవుడి జీవితంలో సగభాగం అయిపోయినాయి. వీటి వల్ల విద్యార్థుల జీవితాలు చిన్నా భిన్నం అవుతున్నాయి. చదువుకు దూరం అవుతున్నారు. చెడు వ్యసనాలకు దగ్గరవుతున్నారు. కానీ వీటన్నింటికీ భిన్నంగా మణుగూరు మండలం పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న కోకిరాల జగదీష్ - దివ్యలకు ఇద్దరు కుమార్తెలు. ప్రథమ పుత్రిక జాన్విక, ద్వితీయ పుత్రిక రితిక యూకేజీ చదువుతోంది. జాన్విక మేధావులు సైతం చెప్పలేని 108 మూలకాల పేర్లను అవలీలంగా చెప్పుతూ, బ్లాక్ బోర్డుపై రాస్తూ ఉంటుంది. ఇది గమనించిన ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకుంది. ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ వారు సర్టిఫికెట్ ఐడి కార్డ్ బ్యాడ్జి మెడల్ పెన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డును బహూకరించారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ బొంబాయి కాలనీ పాఠశాల నందు చదువుతున్న యూకేజీ విద్యార్థి కొకిరాల జాన్విక గిఫ్టెడ్ చిల్డ్రన్‌గా అవతరించింది. మేధావుల ప్రశంసలను పొందుతున్నది. పిరియాడిక్ టేబుల్ లో రేడియం పొలోనియం ఆవిష్కరించిన మేరీ క్యూరీ ఫ్యామిలీ కుటుంబానికి మూడు నోబెల్ ప్రైజ్‌లు లభించాయి 118 మూలకాల ఆవిష్కర్తలలో ఏకైక మహిళ మేరీ క్యూరీ ఆమె అడుగుజాడల్లో కోకిరాల జాన్విక ఉన్నత శిఖరాల అధిరోహించాలని పెద్దలు ఆశీర్వదించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్లు ఎండి ఖాదర్ యూసఫ్ షరీఫ్ ఎండి యాకూబ్ జే.యం ఖాన్,



ఉపాధ్యాయులు పెద్దలు ఆ పాపను అభినందించి ఆశీర్వదించారు. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని సైన్సులో ఉన్నత స్థానాలు చేరుకోవాలని ప్రశంసించారు. 4 నిమిషాల్లో 118 పిరియాడిక్ ఎలిమెంట్స్ చదవడం రాయడం లో రికార్డులు బ్రేక్ చేసింది. తండ్రి కోకిల జగదీష్ భద్రాద్రి పవర్ ప్లాంట్ జూనియర్ అకౌంటెంట్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకున్న ఇద్దరు కూతుర్లు కూడా చదువులో ప్రథమ స్థానం రాణిస్తున్నారని ఆడపిల్లల తండ్రిగా గర్వపడుతున్నారని పేర్కొన్నారు.

భర్త గెలుపు కోసం పువ్వాడ సతీమణి ఇంటింటి ప్రచారం

పువ్వాడ వసంత లక్ష్మీకు

స్వాగతం పలికిన

బిఆర్ఎస్ పార్టీ

మహిళ నాయకురాలు



నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగర ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు కోసం వారి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి నగరంలోని పలు డివిజన్ లో సోమవారం పార్టీ మహిళ నాయకురాలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం డివిజన్లో ఉంటున్న స్థానికులను తమ ఓటు వేసి మళ్ళీ పువ్వాడ అజయ్ కుమార్ ని గెలిపించి.. హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శీలంశెట్టి రమ, కొల్లు పద్మ, సుజాత రెడ్డి, పబ్బ చంద్రిక, బిఆర్ఎస్ నాయకులు పాషా, కొలనుపాక రమాదేవి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఖమ్మం

సింగరేణి మండలంలోని బిఆర్ఎస్‌కు ఇద్దరు ఎంపిటీసీలు, ఎల్‌పిసిఎస్ ఛైర్మన్, రైతుబంధు సమన్వయ కమిటీ ఛైర్మన్‌లు సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపిసిసి మాజీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పాత కమలాపురం, దుబ్బతండ, గంగారాం తండా, విశ్వనాథపల్లి, ఎర్రబోడు, గేట్ రేలకాయలపల్లి, సర్పంచ్‌లు గుగులోత్ పద్మ, గుగులోత్ భద్రి, భూక్యా సుజాత, జ్యోతి, కుర్సం సత్యనారాయణ, భానోత్ సక్సీరాం, సింగరేణి (కారేపల్లి) ఎల్‌పిసిఎస్ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, గాదెపాడు, సీతారాంపురం ఎంపీటీసీలు భూక్యా సోని, భానోత్ రమేష్, సింగరేణి మాజీ ఎంపీపీ భానోత్ పద్మావతి, సింగరేణి రైతుబందు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ పిసిసి వడ్డే నారాయణరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, తోటకూరి రాంబాబు పాల్గొన్నారు.

ఐదుగురు బీఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్‌లోకి

ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలోని కోయగూడెం, గొల్లపల్లి, కొప్పురాయి, శంబుని గూడెం, తడికలపూడి గ్రామాలకు చెందిన ఐదుగురు ఎంపీటీసీలు జాల సంధ్య, చింతా శాంత కుమారి, బట్టు శివ, బానోతు మౌనిక, వాంకుడోతు ధనలక్ష్మి బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. సోమవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలోకి చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి హామీ ఇచ్చారు.

300 కుటుంబాలు కాంగ్రెస్ లోకి

కొణిజర్ల మండలంలోని అమ్మపాలెం, రాజ్యతండా గ్రామాలకు చెందిన సుమారు 300 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. వైరా నియోజకవర్గ ఆత్మకమిటీ ఛైర్మన్ కోసూరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుమ్మా రోశయ్య, దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా, రాజ్యతండా అయ్యప్ప ట్రస్ట్ ఛైర్మన్ సిద్ధు నాయక్, తేజావత్ కోటి, కోసూరి నాగ సైదులు ఆధ్వర్యంలో పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఈ చేరారు.



పాలేరులో సీపీఐ(ఎం) గెలవడం ఖాయం...

రూరల్‌లో తమ్మినేని తనయుడు సంఘమిత్ర విస్తృత ప్రచారం

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



పాలేరులో సీపీఐ(ఎం) గెలవడం ఖాయమని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. పాలేరు సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సిపిఎం శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఏదులాపురం, ఎం.వెంకటాయపాలెం, తల్లంపాడు, కాచిరాజు గూడెం, మద్దులపల్లి, తెల్దారుపల్లి, పొన్నెకల్లు, పోలేపల్లి, ముత్తగూడెం, ఆరేకోడు, రాజీవ్ గహ కల్ప గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏదులాపురం గ్రామంలో తమ్మినేని వీరభద్రం తనయుడు తమ్మినేని సంఘమిత్ర ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయ్యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పేద ప్రజల తరుపున మాట్లాడే వ్యక్తిని చట్టసభలకు పంపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ, పి.సంగయ్య, పి.మోహన్‌రావు, తమ్మినేని వెంకట్రావు, దోనోజు లక్ష్మయ్య, కోటి శ్రీనివాస్, యామిని ఉపేందర్, పొన్నం వెంకటరమణ, సిలువేరు బాబు, వడ్లమూడి నాగేశ్వరరావు, పాపిట్ల సత్యనారాయణ, జక్కంపూడి నాగేశ్వరరావు, గుమ్మడి నర్సయ్య, వల్లెపు సోమరాజు, ఉరడీ విజయ్ రెడ్డి, దుండిగల నాగయ్య, వెంకటేశ్వర్లు, గంధం నాగేశ్వరరావు, పొన్నెకంటి అనిష్,మామిండ్ల మధు పాల్గొన్నారు.

నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే నన్ను ఆశీర్వదించండి

- నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తా
- సీపీఐ(ఎం) ఖమ్మం అభ్యర్థి ఎర్రా శ్రీకాంత్

నవ తెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం నగరంలో కూరగాయల మెయిన్ మార్కెట్‌లో, రోటరినగర్, టేకులపల్లి పలు ప్రాంతాలలో సీపీఎం ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఖమ్మంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే తనను ఓటు వేసి ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఓటేయండి అని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులువై.విక్రమ్ పిలుపునిచ్చారు. స్థానిక బైపాస్ రోడ్డులోని మెయిన్ కూరగాయల మార్కెట్‌లో సీపీఎం టూ టౌన్, ఖానాపురం హవేలీ మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ..ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైనా ప్రజా సమస్యలపై పోరాడారా అని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న తనను గెలిపించాలని కోరారు.తాను సామాన్యుడిని అని, గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ ఉన్నానని, ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, ఆయా మండలాల నాయకులు పిన్నిటి రమ్య, సత్తెనపల్లి శ్రీను, అమరావతి, నర్రా రమేష్, జే.వెంకన్నబాబు, భూక్యా. ఉపేందర్ నాయక్, యమ్.డి.గౌస్, సి.యచ్. భద్రం, షేక్. హుస్సేన్, పకిర్ సాబ్, బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి. బిక్షం పాల్గొన్నారు.



నేను ఇక్కడి వాడిని... ఆదరించండి

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 43, 44, 51, 52వ డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. పువ్వాడ రాక కోసం స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున కదం తొక్కారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ మాట్లాడుతూ.. నేను ఇక్కడి వాడిని, నన్ను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినా ఓడినా ఇక్కడ ఉండడని, హైద్రాబాద్ లేక గండుగులపల్లి పోతాడని, అందుకే ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, కార్పొరేటర్‌లు పాలెపు విజయ వెంకటరమణ, బుర్రి వెంకట్ కుమార్, శీలంశెట్టి రమా వీరభద్రం, దోరేపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజలు లేటెస్ట్ వర్షన్‌ను ఎన్నుకోవాలి

ప్రస్తుతం యుగం లేటెస్ట్ యుగం.. లేటెస్ట్ వర్షన్‌ను ప్రజలు ఆదరిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు ఎవరు మంచి చేస్తారో ఎవరు అభివృద్ధి చేస్తారో చూసి ఎన్నుకోవాలని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని శ్రీ శ్రీ సర్కిల్ లోని హ్యుందాయ్ షోరూంలో భారత్ గ్రూప్స్ అధినేత కేసా శ్రీకాంత్ అధ్వర్యంలో సంస్థ ఉద్యోగులు, సిబ్బందితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కేసా సుభాష్ చంద్రబోస్, జనరల్ మేనేజర్ కృష్ణ, సర్వీస్, సుజీత్, ఆర్కా షోరూం మానేజర్ వేంకటేశ్వరరావు, అమరగాని వెంకన్న పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించండి

- కెసిఆర్‌కు దత్తతపుత్రుడు భట్టి
- అవకాశవాది కమల్ రాజు
- ఎన్నికల ప్రచార సభలో సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ -ముదిగొండ



పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై పోరాడే వారిని ఎమ్మెల్యేగా గెలిపించాలని సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ అన్నారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావుతో కలిసి పాలడుగు భాస్కర్ ముదిగొండ భూపొరాట అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పెద్దమండవ, బాణాపురం, కమలాపురం, గంధసిరి, మల్లారం, వల్లభి, పమ్మి, మల్లన్నపాలెం, చిరుమర్రి గ్రామాల్లో ప్రచారం విస్తృతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై ఓట్లు వేసి గెలిపించాలని పాలడుగు భాస్కర్ ఓటర్లను కోరారు. కార్మిక, కర్షిక, మహిళ, రైతులు దళిత, బడుగు బలహీన వర్గాల సమస్యలే లక్ష్యంగా సిపిఐ(ఎం) ఉద్యమిస్తుందన్నారు. పేద ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎర్రజెండే మార్గంమన్నారు. ఉద్యమించే నాయకులను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపితే ప్రజా సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయన్నారు. మధిర నియోజకవర్గంలో సిపిఐ(ఎం) ఎమ్మెల్యేలగా గెలిసి ప్రజలకు అండగా నిలిచిన బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకటనరసయ్య మధిర అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సిపిఐ(ఎం) ఎమ్మెల్యేల హయాంలోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. బాజి హనుమంతు పాలేరులో గెలిసి ఈప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేశారన్నారు. అమరవీరుల ఆశయాలే సాధనగా పార్టీయే శ్వాసగా,ఉద్యమమే ఊపిరిగా పనిచేస్తున్న ఎర్రజెండాను మధిరలో ఎర్రజెండా ఎగరవేయటం ఖాయమన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు సిపిఐ(ఎం) గెలుపుకు అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో మూడు పర్యాయాలు గెలిచిన మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. మల్లు భట్టి విక్రమార్క కేసీఆర్‌కు దత్తతపుత్రుడని, బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు అవకాశవాదని పాలడుగు విమర్శించారు. తనను గెలిపిస్తే అసెంబ్లీలో ప్రజా గొంతుకగా గళం విప్పుతానన్నారు. ప్రజల ముందుకు మాయమాటలతో గారెడు చేస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓట్ల రాజకీయాలు చేస్తున్నారన్నారు. డబ్బు అవకాశవాద రాజకీయాలను ప్రజలు తిప్పుకొట్టాలన్నారు.కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు కందిమల్ల తిరుపతి, మాదారపు శ్రీనివాసరావు, పాలవాయి పాండురంగారావు, పంద్రకొల రాంబాబు, టిఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య చింతకాయల రామారావు, మరికంటి నరసింహారావు, వత్సవాయి సైదులు, మొక్క సత్యనారాయణ, తేజావత్ వెంకటేశ్వర్లు, కె.కుటుంబరావు, కె.రామచంద్రం, మరికంటి వెంకన్న చావా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిరుమర్రిలో అపూర్వ స్వాగతం

చిరుమర్రిలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ ఆధ్వర్యంలో పాలడుగు భాస్కర్‌కు పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి పూలతో అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు, మహిళలు, యువతి, యువకులు, సానుభూతిపరులు ప్రజలు ఎన్నికల ప్రచార ర్యాలీలో అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, నాయకులు కోలేటి ఉపేందర్,అరుణ పయ్యావుల ప్రభావతి, మోర రామకృష్ణ, బండి శేఖర్, సామినేని రామయ్య, పమ్మి గ్రామసర్పంచ్ కొండమీద సువార్త రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ల కాంగ్రెస్ కావాలా...
సంక్షేమ పథకాల కెసిఆర్ కావాలా

ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి కమల్ రాజు

నవతెలంగాణ-చింతకాని



ప్రతి పనికి కమీషన్ తీసుకునే కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించే కెసిఆర్ ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఓటర్లను కోరారు సోమవారం చింతకాని మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ ఓటు అడిగే హక్కు నాకు మాత్రమే ఉందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మధిర అభివృద్ధి జరిగిందన్నారు. దళిత బంధు దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధికి బాటలు వేయండి..ఆటంక పర్చకండి

- సత్తుపల్లిని జిల్లా చేయాలనే దృఢ సంకల్పం ఉంది
- సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లిని జిల్లాను చేయాలనే దృఢ సంకల్పం ఉందని, 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణను 30కిపైగా జిల్లాలను చేసిన కేసీఆర్‌కు సత్తుపల్లిని జిల్లా చేయడం అంత పెద్ద పనేంకాదని సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. ఆదివారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సండ్ర బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో పలుచోట్ల సమావేశాలు ఏర్పాటు చేసి అక్కడి ప్రజలతో మాట్లాడారు. మళ్లీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నింటిని కేసీఆర్ అమలు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వచనాలకు తోడుగా ప్రజల్లో కేసీఆర్ పట్ల, ఆయన అమలు చేస్తున్న పథకాలపై ప్రజా స్పందన అనూహ్యంగా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు అమలు చేయలేని అనేక పథకాలను కేసీఆర్ చేసి చూపించారన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే వచ్చే సంక్రాంతి నుంచి తెల్లకార్డు ఉన్న వారందరికి సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రూ. 400లకే గ్యాస్‌బండ, పేదింటి మహిళలకు నెలకు రూ. 3వేలు అందిస్తారన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, అభివృద్ధికి బాటలు వేయాలని, ఆటంక పర్చొద్దని సండ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మెన్, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులను ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, చాంద్‌పాషా, వేములపల్లి మధు, మేకల నరసింహారావు, నడ్డి ఆనందరావు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సండ్ర సతీమణి మహాలక్ష్మి

నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సేవే పరమావధిగా భావించే ప్రజల మనిషి సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర సతీమణి మహాలక్ష్మి ప్రజలను కోరారు. సోమవారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12, 14 వార్డుల పరిధిల్లో ఉన్న ద్వారకాపురి గాంధీనగర్ వీధుల్లో మహాలక్ష్మి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్యలతో కలిసి ఆయా వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12, 14 వార్డుల కౌన్సిలర్లు ఎండీ సలీమా ఖాతూమ్ గఫార్, గుండ్ర రాఘవేంద్ర, నాయకులు రుద్రాక్షల అప్పాచారి, గఫార్, యాసా రాంబాబు, కారంపుడి విద్యాసాగర్, వేల్పుల ప్రసాద్, జొన్నలగడ్డ విజయ్, తడికమళ్ల సాల్మన్, అశోక్, నడ్డి నాగరాజు, హరనాధ్ పాల్గొన్నారు.

ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపించండి

- పిట్టల అర్జున్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

నవతెలంగాణ-చండ్రుగొండ



ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపించాలని, ప్రజా సంఘాల బలపర్చిన సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో కమ్యూనిస్టులకు ప్రాధాన్యం ఉండాలని, అప్పుడే ప్రజా గొంతుక సభలో వినబడుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి జిల్లాలో ఒక్క సీటు కూడా రాకుండా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమగ్రాభివృద్ధికి బీఆర్ఎస్, కాంగ్రెస్ వద్ద ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. ఈ నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాట నిర్వహించింది సిపిఎం పార్టీనేనని అన్నారు. అభ్యర్థి విద్యార్థి వయస్సులోనే వామపక్షాలు నిర్వహించే ప్రజా ఉద్యమాలకు ఆకర్షితుడైనాడనీ, 25 యేండ్లు ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించిన సుదీర్ఘ అనుభవం ఉందన్నారు. కార్మికవర్గ నాయకుడిగా ఆశాలు, అంగన్ వాడీలు, హమాలీలు, గ్రామపంచాయతీ వర్కర్స్, బిల్డింగ్ వర్కర్స్, వివోఏ-ఐకేపిలు, పామాయిల్ గెలలు కొట్టే కార్మికుల సమస్యలపై అపార అనుభవం కల్గిన వ్యక్తన్నారు. డబ్బు, అవకాశవాద రాజకీయాలు, పార్టీ ఫిరాయింపుదారులను ఓడించాలని అన్నారు. చండ్రుగొండ మండలంలో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కొట్లాడిందనీ, ప్రత్యేకంగా పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోసం విశేషమైన కృషి చేసిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి ఎ.రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు వేణు, రాయ్ రాజా, మిరియాల మోహనరావు, విప్పర్ల వెంకటేశ్వర్లు, తిరుమలరావు, రామడుగు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నిత్యం ప్రజల పక్షానే

- రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



సీపీఐ(ఎం) నిత్యం ప్రజల పక్షానే పోరాటాలు నిర్వహిస్తుందని, ఈ నెల 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో యువకుడు, పోరాట పటిమ కలిగిన సిపిఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ డిసిసిబి ఛైర్మెన్ యలమంచి రవికుమార్ ఓటర్లను కోరారు. సోమవారం మండల పరిధిలోని కొత్త బండారిగూడెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సిపిఐ (ఎం) చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన పాయం కామయ్య, కాటిబోయిన మల్లయ్య, కాటేబోయిన సత్యనారాయణ, కాటేబోయిన శ్రీను, అన్వేష్, ఇర్ప కొండయ్య, సొందే చిన్నబాబు, జానీబాబు, సొందే అంజిబాబు, రామకృష్ణ, పాయం భద్రయ్యలు మాట్లాడుతూ సిపిఐ(ఎం) చేసే పోరాటాలకు విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. సిపిఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు, యలమంచి రవికుమార్ మాట్లాడుతూ.... పార్టీలో చేరిన కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఇది చాలా శుభ పరిణామమన్నారు. సిపిఐ(ఎం) గెలిచినా ఓడినా ప్రజల పక్షమే పని చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్యకు రోజు రోజుకు ప్రజా ఆదరణ పెరుగుతుందన్నారు. మండలంలో నష్టపోయి న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సూర్యచంద్రరావు, బొల్లి సత్యనారాయణ, కుమ్మరి కుంట్ల సాంబశివరావు, తెల్లం ధర్మయ్య, ఎండి. బేగ్, వాగే ఖాదర్‌బాబు, రేసు వీరస్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఏజెన్సీలో అత్యాధునిక సాంకేతిక విద్యను అందిస్తున్న

పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల



- తండ్రి ఆశయాలను కొనసాగిస్తున్న తనయ

నవతెలంగాణ-భద్రాచలంరూరల్



భద్రాచలం ఏజెన్సీ పరిసర ప్రాంతాలలో అరకొర వసతులు ఉన్న 1997 సంవత్సరంలోనే ఉమ్మడి ఖమ్మం విద్యార్థులకు అత్యాధునికమైన ఇంజనీరింగ్ విద్య అందించాలనె లక్ష్యంతో భద్రాచలం మండలంలోని ఎట్టపాక మేడ్ వై ప్రాంతంలో పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించారు. డాక్టర్ రేవా సతీష్ పాల్ రాజ్ వెనకబడిన ప్రాంతాలలో అత్యాధునిక సాంకేతిక విద్యను అందించాలనె లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం జిల్లాలో మొట్టమొదటి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పారు. జీవిత ప్రారంభం నుండి ఏజెన్సీ ప్రాంతంలో అనేక రకాల విద్యాసంస్థలు నెలకొల్పి పేద బలహీన వర్గ విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు వివిధ మిషన్స్ ద్వారా నిర్వహిస్తూ విద్యతో పాటు అనేక రకాల సేవా కార్యక్రమాలను రేవా సతీష్ పాల్ రాజ్ హయంలో నిర్వహించారు. భద్రాచలం బస్టాండ్ నుండి మూడు కిలోమీటర్ల అతి తక్కువ సమీపంతో పాటు కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కి 43 కిలోమీటర్ల దూరంతోపాటు విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి కేవలం 210 కిలోమీటర్ల దూరంలోనే ఉండే విధంగా ఈ ప్రాంతాన్ని ఎంచుకోవడం జరిగింది. కళాశాల స్థాపించిన నాటి నుండి దేశ విదేశాలలో అత్యధిక ఉద్యోగ కల్పనే లక్ష్యంగా తనకున్న ఇతర దేశాల ప్రతినిధుల సంబంధాలను సైతం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలాగా రేవ సతీష్ పాల్ రాజ్ కృషి చేశారు. 2014 రాష్ట్ర విభజన అనంతరం ఎట్టపాక మండలం ఆంధ్ర ఆంధ్రప్రదేశ్‌లో కలవడంతో ఇం జనీరింగ్ కాలేజ్ ఆంధ్ర ప్రదేశ్‌కి బదిలీ అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ విద్యార్థులకు విద్యను అందించడంలో ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా జేఎన్టీయూకే కాకినాడకి అనుబంధంగా కళాశాలను నడిపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నారు. 2019 కరోనా అనంతరం విద్యా వ్యవస్థలో వచ్చినటువంటి పరిణామాల నేపథ్యంలో పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆశయాన్ని పక్కదారి పట్టకుండా ఉండేందుకు రేవ సతీష్ పాల్ రాజ్ తనయురాలు వరలక్ష్మి ఛైర్మన్ బాధ్యతలు తీసుకున్నారు. వరలక్ష్మి తో పాటు కాలేజీ సెక్రటరీ జకరయ్య బాలరాజు వారసుడైన రాజశేఖర్ బాధ్యతలు తీసుకొని కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నారు. అత్యధిక లేబరేటరీతో పాటు కంప్యూటర్ లాబరేటరీ, ప్లేగ్రౌండ్ వంటి ఇతర వసతులను కల్పిస్తూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులను ఎంపిక చేసి విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు అన్ని రకాల అవకాశాలను వరలక్ష్మి నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుంది. ఏజెన్సీకి ఎన్నో రకాల సేవలు అందించి తన జీవితాన్ని మన్యం ప్రజలకు అంకితం ఇచ్చిన రేవ సతీష్ పౌల్ రాజ్ విగ్రహాన్ని కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి సంవత్సరం ఆయన జన్మదినం వేడుకలను కళాశాలలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కళాశాల ఆధ్వర్యంలో భద్రాచలంలో నిర్వహించు అనేక రకాల సాంస్కృతిక, ఆధ్యాత్మిక క్రీడా రంగా కార్యక్రమాలకు పౌల్రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ నుండి చేయూతనందిస్తూ విద్యాసంస్థల నిర్వహణ అంటే వ్యాపార కేంద్రాలు కాదు సామాజిక బాధ్యతని నిరూపిస్తున్న పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి నవతెలంగాణ పత్రిక నుండి ప్రత్యేక అభినందనలు తోపాటు రేవ సతీష్ పాల్ రాజ్ 80వ జన్మదిన వేడుకలలో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తుంది.



ఒక పారిశ్రామికవేత్తతో నేను తలపడుతున్నాను..

- నన్ను ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట



తాను ఒక పారిశ్రామికవేత్తతో ఈ నెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఢీకొంటున్నానని ప్రజలందరూ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో తాను అశ్వారావుపేట నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి మరొక్కసారి అసెంబ్లీకి పంపాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ప్రజలను అభ్యర్థించారు. మండలంలోని మల్లారం గ్రామంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి సమక్షంలో మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రెండున్నర సంవత్సరాలలో 800 కోట్ల రూపాయలు ఖర్చుచేసి కెసిఆర్ సహకారంతో సిసి రోడ్లతో పాటు, ఆర్ & బి రోడ్లు, నీటి వసతి అశ్వారావుపేట మండల కేంద్రంలో డిగ్రీ కాలేజి, 100 పడకల ఆసుపత్రి, డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, నియోజకవర్గంలోని 5 మండలాలకు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశానన్నారు. ఎన్నికల కోడ్ వల్ల కొద్దిగా పెండింగ్ పడిందని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు 26 వేల ఎకరాల పోడు భూములు పట్టాలు ఇప్పిచ్చానని పోడు సమస్య ముఖ్యమంత్రి కెసిఆర్‌కి తెలియజేసినప్పుడు నాపై ఒక హాస్యం చేశారని మెచ్చా నీవుకూడా పోడు నరుక్కున్నావా అన్నారని ఇది మా గిరిజనుల కల అని గత 50 సంవత్సరాలుగా పోడు కొట్టుకుంటున్నారని వాళ్ళకి పట్టాలు ఇవ్వాల్సిందే అని తెలియజేయడంతో పట్టాల పంపిణీ జరిగిందని పేర్కొన్నారు. 2014కు ముందు ప్రస్తుతం అశ్వారావుపేట నియోజకవర్గం ఎలా ఉందో ప్రజలే ప్రత్యక్షంగా చూసి ఆ అభివృద్ధికి కారణమైన కెసిఆర్ సహకారానికి మరొక్కమారు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రాంతంలో ఉద్యానపంటలు ఎక్కువగా సాగు అవుతుంటాయని పామాయిల్ పంటకు ధర స్థిరీకరణ చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మెచ్చా కోరారు. ఈ నియోజకవర్గంలో రెండు పామాయిల్ ఫ్యాక్టరీలు ఉండగా రైతుల అవసరాల దృష్ట్యా మూడవ ఫ్యాక్టరీ కావాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే మూడవ ఫ్యాక్టరీ నిర్మాణానికి 35 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఈ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమం ఇటీవలే అశ్వారావుపేటలో జరిగిందని రైతును రాజును చేసే ప్రభుత్వం బిఆర్‌యస్ ప్రభుత్వమే అని మెచ్చా పేర్కొన్నారు.

నా 25 ఏళ్ళ రాజకీయ అనుభవంలో ఇంత పెద్ద సభ చూడలేదు : ఎంపీ నామా నాగేశ్వరరావు

నా 25 ఏళ్ళ రాజకీయ అనుభవంలో మండలంలో ఇంత పెద్ద రాజకీయ సభను నేను చూడలేదని ఎంపీ తెలిపారు. మల్లారంలో జరిగిన ఆశీర్వావ సభలో ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీని ప్రజలందరూ మరొక్కసారి ఆలోచించి ఆశీర్వదించి మూడవ సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను ప్రజలను నియమించాలని పేర్కొన్నారు.

అమ్ముడు పోయే అభ్యర్థిని నమ్మొద్దు

- అద్దె అభ్యర్థిని ఓడించండి
- సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి
- జోరందుకున్న సీపీఐ(ఎం) ప్రచారం
- త్రిముఖ పోటీ అంటున్న రాజకీయ విశ్లేషకులు

నవతెలంగాణ-చర్ల



మాయమాటలు చెప్పి ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఇతర పార్టీలకు అమ్ముడుపోయే, ఎక్కడినుండో అద్దెకు తెచ్చిన అద్దె అభ్యర్థులను నమ్మొద్దని సీపీఐ(ఎం) బలపరిచిన కారం పుల్లయ్యనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎలమంచిలి రవికుమార్ అన్నారు. మన నియోజకవర్గంలో పుట్టి పెరిగి కుంజా బుజ్జి, సున్నం రాజయ్య వారసత్వం తీసుకొని దుమ్ముగూడెం మండలం వాసి నిరంతర పోరాట యోధుడు కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సుమారు 23 సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై పోరాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే ఆదర్శవంతమైన నాయకుడు కారం పుల్లయ్య అని వారు కీర్తించారు.

జోరందుకున్న సీపీఐ(ఎం) ప్రచారం

ప్రజాదారణ పొందిన సీపీఐ(ఎం) ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రచారంలో కొంత ఆలస్యమైనప్పటికిని ప్రచారం ప్రారంభించిన వారం రోజుల్లోనే పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం ప్రారంభమైందని అనుకోవచ్చు. ముఖ్య నాయకులను కలుస్తూ పార్టీ శ్రేణులు రాత్రి పగలు అని తేడా లేకుండా శ్రమిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఆది నుండి జన బలం ఉన్న పార్టీకి గెలుపు తధ్యమని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆ మార్పులో ఈసారి భద్రాచలం గడ్డపై ఎర్రజెండా తప్పకుండా ఎగురుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు త్రిముఖ పోటీగా రాజకీయం చర్ల మండలంతో సహా భద్రాచలం డివిజన్లోనే నడుస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం సీపీఐ(ఎం) నాయకులు మండల కేంద్రంలో పలువురు ప్రముఖులను కలవడంతోపాటు ఆదివారం సంతలో ప్రచార జోరుగా సాగింది. ఆయా కార్యక్రమాల్లో మండల కార్యదర్శి కారం నరేష్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి. మధు, జిల్లా నాయకులు కే. బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల నాయకులు మచ్చ రామారావు, పి. సమ్మక్క, పి. బాలాజీ, దొడ్డిహరి నాగ వర్మ బి. చంటి, తాటి నాగమణి, సత్రపల్లి సాంబశివరావు, కోరం కాంతారావు, సారోని వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుకును గెలిపించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

ప్రజా సమస్యలపై పోరాడే ఎర్ర జెండా సీపీఐ(ఎం)అభ్యర్థి పిట్టల అర్జున్‌ని గెలిపించాలని సీపీఐ(ఎంం) జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. మండల పరిధిలోని బుచ్చన్నగూడెం గ్రామంలో తాటి సూర్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో కొండపల్లి శ్రీధర్ మాట్లాడారు. నియోజకవర్గంలో పేదల పక్షాన పోరాడిన పిట్టల అర్జున్‌నీ ఆంబ్లికి పంపించాలని, ప్రజా గోంతుకుగా అయన నిలబడతారని తెలిపారు. సుత్తి కొడవలి గుర్తుకు ఓటు వేసి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, మాడివి నాగరాజు, కోటయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల గొంతుక సీపీఐ(ఎం)ను గెలిపించండి

- కార్పొరేట్ పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించండి
- సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి కారం పుల్లయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం



బడా కార్పొరేట్ శక్తులకు నాయకత్వం వహిస్తున్న బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి అనునిత్యం ప్రజల పక్షాన ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న సిపిఐ(ఎం)ని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని పౌలూరుపేట, పాత నారాయణరావుపేట, కొత్త నారాయణరావుపేట, గుర్రాల బైలు, సింగారం, వైట్ నాగారం, నిమ్మలగూడెం గ్రామాలను పర్యటించి తన గెలుపుకు సహకరించాలని, తద్వారా ప్రజా సమస్యలు మరింత మెరుగ్గా పరిష్కరించే అవకాశం దొరుకుతుందని ఆయన తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, పుల్లయ్య మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న సిపిఐ(ఎం) పార్టీని గెలిపించి అసెంబ్లీకి పంపించడం ద్వారా ప్రజా పోరాటాలకు మరింత బలం చేకూరుతుందన్నారు. తద్వారా అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలతో పాటు చట్టసభల్లో కూడా పోరాటం చేసి హక్కుల సాధించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. నాడు జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డమీద ఎర్రజెండా నాయకత్వంలో అనేక ప్రజా పోరాటాలు నిర్మిస్తున్నామని విజయాల సాధిస్తున్నామని, పోరాటాలే ఊపిరిగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమరశీలంగా ఉద్యమిస్తున్న సిపిఐ(ఎం) పార్టీని ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి కామ్రేడ్ కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో నాయకులు మర్మంచంద్రయ్య, బొల్లి సూర్యచంద్రరావు, మారాయిగూడెం సర్పంచ్ తిరుపతిరావు, సరియం ప్రసాద్, ఉబ్బ భద్రయ్య, సరియం సీతారామయ్య, బొల్లి సత్యనారాయణ, అర్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వనమాను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- ఎంపీ వద్దిరాజు

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి



కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ ముఖ్యులతో ఎంపీ వద్దిరాజు ఇష్టాగోష్టి కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, సీనియర్ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఎంపీ రవిచంద్ర సోమవారం ఉదయం లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ ముఖ్యులతో సుమారు గంటన్నరసేపు ఇష్టాగోష్టి జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మధ్య నెలకొని ఉన్న అభిప్రాయబేధాలను పక్కనబెట్టి పార్టీ కోసం, కేసీఆర్ గురించి అంకితభావంతో పనిచేద్దామన్నారు. మీ కష్టనష్టాలలో పాలు పంచుకుంటానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తక్షణ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ రవిచంద్ర వారికి భరోసానిచ్చారు. ఎంపీ వద్దిరాజుతో సమావేశమైన వారిలో జేవీస్ చౌదరి, అన్వర్, లగడపాటి రమేష్, తాండ్ర కృష్ణార్జునులు, ఐకే సత్యనారాయణ, మహేష్,కొల్లి పద్మ తదితరులు ఉన్నారు.

మధ్యతరగతి వ్యాపార వర్గాలలో దూసుకుపోతున్న సీపీఐ(ఎం)

నవతెలంగాణ-భద్రాచలం



భద్రాచలం పట్టణ వ్యాప్తంగా మధ్యతరగతి వ్యాపార వర్గాలలో సీపీఐ(ఎం) ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి చుక్క దూసుకుపోతుందని స్పష్టమవుతుంది. యువకుడు సంస్కార వంతుడైన కారం పుల్లయ్య అభ్యర్థిని పట్టణంలోని వ్యాపార మధ్యతరగతి వర్గాలు పూర్తిస్థాయిలో బలపరుస్తున్నట్టుగా కొట్టచిన్నట్టు కనబడుతుంది. ప్రధానంగా పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో గొల్ల బజార్, ఇందిరా మార్కెట్, సూపర్ బజాజ్ సెంటర్‌తోపాటు కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాలలో వ్యాపార మధ్య తరగతి సెక్షన్ల ఎన్నికల బాధ్యులైన పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరం వెంకరెడ్డి, నాలుగో వార్డ్ మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు నేతృత్వంలో అభ్యర్థి కారం పుల్లయ్య డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వ్యాపారస్తులు పెద్ద ఎత్తున కారం పుల్లయ్యకు స్వాగతం పలికి భద్రాచలం నియోజవర్గంలో సీపీఐ(ఎం) లేని లోటు ఈ ఐదు సంవత్సర కాలంలో చూసామని భవిష్యత్తులో అలాంటి పొరపాటు మరోసారి జరగకుండా కారం పుల్లయ్యను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. మధ్యతరగతి కుటుంబాలలోని ప్రజలు కూడా భద్రాచలం అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కేటాయించని అహంకారి బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి భద్రాచల ప్రజల ఐక్యతను కేసీఆర్‌కు రుచి చూపిస్తామని స్పష్ట చేస్తున్నారు. భద్రాచలం పట్టణాన్ని నిర్లక్ష్యం చేస్తున్న బీఆర్ఎస్‌కి అభివృద్ధికి నిధులు సాధించలేని కాంగ్రెస్ పార్టీకి ఏకకాలంలో బుద్ధి చెప్పి ఈ ఎన్నికలలో సీపీఐ(ఎం) తిరిగి గెలిపించుకొని భద్రాచల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ఇటు మధ్యతరగతి అటు వ్యాపార వర్గా ప్రజలు ముక్తకంఠంతో ఆ పార్టీ నాయకత్వ బృందానికి హామీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. సీపీఐ(ఎం) ఆదరణను చూపిస్తున్న ప్రజలకు కారం పుల్లయ్య ధన్యవాదాలు తెలుపుతూ తనను గెలిపిస్తే భద్రాచల సమగ్ర అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలందరూ భాగస్వామిని చేసి అభివద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే.రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి .నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా సోషల్ మీడియా బాధ్యులు బి. రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు, సంతోష్, పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు, చేకోటి శ్రీనివాస్, కొరడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని సింగరేణి ఉద్యోగి మృతి

నవతెలంగాణ-అశ్వాపురం

రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన సున్నం పాపయ్య (28) అశ్వాపురం మండలం లోని మామిళ్ళ వాయి గ్రామంలో గల బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా వెంకటాపురం గ్రామం వద్ద రైలు ఢీకొని మరణించాడు. మృతి చెందిన వ్యక్తి సింగరేణిలో ఉద్యోగం చేస్తున్నాడు. మతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం'

- డీసీసీబీ చైర్మెన్ బ్రహ్మయ్య

నవతెలంగాణ-పినపాక



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటడం ఖాయమని డిసిసిబి చైర్మన్ తుళ్లూరు బ్రహ్మయ్య అన్నారు. సోమవారం పినపాక మండల పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాయ వెంకటేశ్వర్లు అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ప్రజల గుండెల్లో కాంగ్రెస్ స్థానం పదిలంగా ఉందన్నారు. సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అయోధ్య మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ లు తోడుదొంగలని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే కేంద్రంలో ఉన్న బిజెపికి ఓటు వేసినట్టే అని తెలిపారు. పినపాక నియోజకవర్గంలో చేతి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. అనంతరం కాంగ్రెస్ టిపిసిసి సభ్యులు చందా సంతోష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతో ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీలో చేరిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. బూత్ స్థాయి నాయకులు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. బీఆర్ఎస్ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దొండపాటి వాసు పయనమేటో..?

నవతెలంగాణ-జూలూరుపాడు



మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు దొండపాటి వాసు జిల్లా రాజకీయాల్లో అత్యంత చురుగ్గా పాల్గొనే నాయకుడు. అతను పార్టీ మారుతారా అనే వార్త జూలూరుపాడు మండలంలోని ప్రస్తుతం చర్చనీయాంశమైంది. అతను ఏ పార్టీలోకి వెళ్తారని అందరు ఆశక్తిగా ఎదురుచూస్తున్నారు.

నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ 11వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పట్టణంలోని చర్ల రోడ్డులో గల నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆఫీస్ నందు వృద్ధులకు, దివ్యాంగులకు 11వ వార్షికోత్సవ సందర్భంగా బట్టల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గ ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగాదుర్గ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలంలో ప్రముఖులైనటువంటి పాకాల దుర్గా ప్రసాద్, డాక్టర్ ఉదయ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు భీమపాక పెదరాజు, రిటైర్డ్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు,ఈటే రాజేశ్వరరావు, వసంత, సంస్థ నిర్వాహకులు కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వరరావు, పామరాజు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

- ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్

నవతెలంగాణ-పాల్వంచ



ఎన్నికల సంఘం నియమావళి మేరకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్ తెలిపారు. సోమవారం కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని 91 నుండి 99, 153 నుండి 167 పోలింగ్ కేంద్రాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించి ఏర్పాట్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, దివ్యాంగులు, వయోవృద్దుల కోసం ర్యాంపులు, దివ్యాంగుల సహాయార్థం వీల్ చైర్లు సిద్ధంగా ఉంచాలని, బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. నూతన ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై సులభంగా అర్థమయ్యే విధంగా ఈవీఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బూతు స్థాయి అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి జినుగు మరియన్న డిటి అంజద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్‌ల పరిశీలన

- రెండు దరఖాస్తులు రద్దు

నవతెలంగాణ-అశ్వారావుపేట

సోమవారం జరిగిన నామినేషన్ పరిశీలనలో భాగంగా 23 మంది అభ్యర్థులకుగాను ఇరువురు అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు తిరస్కరించారు. సిపిఐ(ఎం) డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గోగ్గెల ఆదినారాయణ బి.ఫాం సమర్పించుకోవడం, బహుజన ముక్తి పార్టీకి చెందిన అభ్యర్థి దారావతు హనుమంతరావు దరఖాస్తు సంపూర్ణంగా లేకపోవడంతో తిరస్కరణకు గురైనట్లు ఎఇఆర్‌ఒ, తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. దీంతో 21 మంది నామినేషన్‌లు ఆమోదం పొందాయి. ఇక ఉపసంహరణ మిగిలింది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్, ఎన్నికల ఇంచార్జి కొక్కెరపాటి పుల్లయ్య, బిఎస్పీ అభ్యర్థి మడకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పిట్టల అర్జున్‌రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

నవతెలంగాణ-దమ్మపేట



అశ్వారావుపేట నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్‌రావుని అత్యధిక మెజార్టితో గెలిపించాలని సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటేరియట్ మెంబర్, అశ్వారావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొక్కెర పాటి పుల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ(ఎం) దమ్మపేట మండల కమిటీ సభ్యుల శాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశం సీనియర్ నాయకులు అప్పారావు అధ్యక్షతన సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పార్టీ నాయకులు సభ్యులు సైనికులు లాగా పనిచేయాలని, ఇంటింటికి తిరిగి డోర్ క్యాంపియన్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం అభ్యర్థి పిట్టల అర్జున్‌రావు, దమ్మపేట మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, పిల్లి నాయుడు కొలికి పోగు శ్రీనివాసరావు , కొప్పుల శ్రీనివాసరావు, భోగి నరసింహారావు, పెనుబల్లి నాన్నారావు, సిహెచ్ బ్రహ్మయ్య, పుష్కల రామకృష్ణ, కోరం గోపిరాజు, కారం లెనిన్, మోటేపల్లి ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పెయింటింగ్ పోటీలకు ఏకలవ్య విద్యార్థులు

పాల్వంచ : రాష్ట్ర స్థాయి పెయింటింగ్స్ పోటీల్లో ఏకలవ్య విద్యార్థులు మంచి ప్రతిభ చూపార‹ ప్రిన్స్‌పాల్ కాయం స్వర్ణలత సోమవారం ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 9వ తేదీన జరిగిన జిల్లా స్థాయి ఎన్‌టిపిసి పెయింటింగ్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. నవంబర్ 16వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి పెయింటింగ్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పాల్వంచ విద్యార్థులు దీక్షిత, గగనశ్రీలు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారిని ఆర్ట్ టీచర్ వాంకుడోత్ రమేష్, ఉపాధ్యాయులు గౌతమి, సునీల్, సత్యనారాయణలు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లే పొత్తులకు పిలిచాయి

- కేసిఆర్ బీజేపీకి భయపడి వెనకడుగు వేస్తే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధిలేదు
- ఎవరితో పొత్తులు లేవు ఒంటరిగానే సీపీఐ(ఎం) 19 స్థానాల్లో పోటీ
- గత వైభవాన్ని పునర్మిద్దాం... పట్టుదలతో పనిచేయండి
- శ్రేణులంతా ఒక్క ఓటు మిస్ కాకుండా వేసి ఇతరులతో వేయించాలి
- ఆశయాలు కలిగిన దుగ్గి కృష్ణను గెలిపించాలి
- సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

నవతెలంగాణ-ఇల్లందు

ప్రవేటీకరణ,కార్పోరేటీకరణలో దూసుకెళుతు మత రాజకీయాలతో దేశాన్ని అన్ని రంగాల్గొ దేశాన్ని బీజేపి బ్రష్టుపట్టిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు విమర్శించారు. దీన్ని ఎదుర్కొవాలని కాంగ్రేస్ పార్టీయే పొత్తులకు ఆహ్వానించిందన్నారు. వారే ఇచ్చిన మాట తప్పారని పొత్తుల పట్ల వారికి చిత్తశుద్ధి లేదన్నారు.మునుగోడు ఎన్నికల్లో వామపక్షల సహాయంతో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ తొలుత పొత్తులు ఉంటాయని చెప్పి కేసిఆర్ బీజేపికి భయపడి వెకడుగువేశారని అన్నారు. దీని మూలంగా ఒకంటరిగానే సిపిఎం పార్టీ బరిలోకి దిగాల్సి వచ్చిందన్నారు. కొత్తగూడెంలో సిపిఐ పార్టీకి మద్దతు ఇస్తునన్నట్లు పేర్కొన్నారు. రాష్టంలో సిపిఎం పార్టీ 19 స్దానాల్గొ పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1952 నుండి కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న ఇల్లందు గత వైభవాన్ని పునర్మిద్దామని ప్రతి ఒక్కరూ పట్టుదలతో పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్దానిక ఏలూరి భవన్‌లో సోమవారం ఖమ్మం,కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లా



కార్యదర్శులు,ఇల్లందు,కామేపల్లి,టేకులపల్లి,గార్ల,బయ్యారం మండలాల కార్యదర్శులు,పార్టీ బాధ్యులు,ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాట్లాడారు. గతంలో పిడిఎఫ్ తరపున సిపిఎం అభ్యర్థి కెఎల్ నర్సింహారావు రెండు విడతలు ఎంఎల్‌ఏగా గెలుపొందారని, కంగల బుచ్చయ్య , 1983లో స్వర్గీయ గుగులోత్ ధర్మా కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారని అన్నారు. 30ఏండ్ల అనంతరం 2023 అసెంబ్లి ఎన్నికల్లో ఉన్నతమైన ఆశయాలు కలిగిన దుగ్గి కృష్ణ సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం,కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు,అన్నవరపు కనయ్య,సాధుల శ్రీనివాసరావు,రాష్ట్ర నేత పి.రాజారావు, జిల్లా కమిటి సభ్యులు నబి,రేపాలకు శ్రీను,మండా రాజన్న,గార్ల,బయ్యారం,ఇల్లందు,కామేపల్లి,టేకులపల్లి మండలాల కార్యదర్శులు నేతలు జిల్లా నేతలు కూకట్ల శంకర్,కుంట ఉపేందర్, బాదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఛాలెంజ్‌గా తీసుకోవాలి స్పీడ్ పెంచి ధీటుగా పనిచేయాలి

ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

అసెబ్లి ఎన్నికల్గొ సిపిఎం అభ్యర్థిని గెలిపించడాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలి స్పీడ్ పెంచి ధీటుగా పనిచేయాలని ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గతంలో నియోజవర్గలంలోని కామేపల్లి, గార్ల, బయ్యారం, టేకుపల్లి, ఇల్లందులో మున్సిపల్ ఛైర్మన్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, జెడ్‌పిటీసిలు గెలిపించుకున్న చరిత్ర ఉందన్నారు. కాంగ్రేస్, బీఆర్ఎస్‌లో గృపుల లొల్లి ఉందని ఓట్లు క్రాస్ అయ్యే అవకాశం ఉన్నందున అవి సిపిఎంకు పడే విధంగా శ్రేణులు



కృషి చేయాలన్నారు. ఇది ఒక ఉద్యమంగా తీసుకోవాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో తపడు తూ సిపిఎం పార్టీ త్రిముఖ పోటీ ఇవ్వాలన్నారు. దశాబ్దాలుగా ఎన్నొ ఉద్యమాలు చేసి పోరాట పటిమ ఉన్న పార్టీ సిపిఎం అని ముందు పీఠిన నిలబెట్టాల్సిన బాద్యత అందరిపై ఉందన్నారు.

ఇంటింటి ప్రచారం చేయాలి

మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాసరావు



రాష్ట్రం, జిల్లా, నియోజవర్గాల్లో కమ్యూనిస్టుల శక్తి పెంచాలని సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. బూర్జువా పార్టీలు మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నాయన్నారు. 2014లో నీళ్ళు నిధులు నియామకాలతో గద్దెనెక్కిన కేసిఆర్ పదవి పవర్ రుచి మరిగారని మరోసారి గెలవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వారికి అవసరం ఉన్నప్పుడే కమ్యూనిస్టులు గుర్తొస్తారని అన్నారు. జనంలోకి ధైర్యంగా వెళ్ళాలని, ఎన్నిక ష్టాలు వచ్చినా ఎదుర్కొవాలన్నారు. సిపిఎం పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించాలని గత పార్టీల పాలనలో ఎం జరిగిందో ప్రజలు, ప్రాంతాలు ఎలా నష్టపోయాయో వివరించాలన్నారు. సిపిఎం మ్యానిఫెస్టోను విరివిగా ప్రచారం చేయాలన్నారు.

అధికార పక్షాన్ని నిలదీసి సమస్యలు సాధించడానికి దుగ్గి కృష్ణను గెలిపించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

ప్రతిపక్షం గట్టిగా ఉంటేనే ప్రభుత్వం సక్రమంగా విధులు



నిర్వహిస్తుందని అధికార పక్షాన్ని నిలదీసి సమస్యలు సాధించడానికి దుగ్గి కృష్ణను గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. స్దానిక ఏలూరి భవన్‌లో జరిగి సమావేశంలో మాట్లాడారు. సిపిఎం పార్టీ బలం పెంచుకోవాల్సిన అసరం ఉందన్నారు. స్దానిక నేతలు ఓటర్లను కలుసుకుని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ప్రజల దృష్టికి తీసుకెళ్ళి ఓట్ల శాతాన్ని పెంచుకునే ప్రయత్నం చేయాలన్నారు.

దశాబ్దాల చరిత్ర బొందల గడ్డగా మార్చారు

బొగ్గుగనులను నిర్వీర్యం చేస్తు ప్రవేటీకారణకు పాల్పడుతున్న పార్టీలను ఓడించాలి

సిఐటియు రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.రాజారావు



సింగరేణిలో బొగ్గుగనుల ప్రయివేటీకరకు పూను కూంటూ నిర్వీర్యం చేస్తున్న పార్టీలను ఓడించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూని యన్(సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఇల్లందు సిపిఎం పార్టీ నిర్మాతల్లో ఒకరైన పి.రాజారావు అన్నారు. 150 ఏండ్ల చరిత్ర కలిని ఇల్లందులో బొగ్గుగనులు అంతరించాయన్నారు. ఓసిలతో బొందల గడ్డగా మార్చారని అన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నారని అన్నారు. బొగ్గు బ్లాకులు ప్రయివేటకు ఇచ్చిన బీజేపి తీరును దుయ్యబట్టారు. ఇదే బాటలో గతంలో కేసిఆర్ కూడ ఉన్నారని బీజేపి విధనాలకు వంతపాడుతు ప్రయివేటీకరణుకు మద్దతు పటకడం దారుణమన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతున్న అభ్యర్థిని ఆశీర్వదించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థికి వీరభద్రంకు జూలూరుపాడులో ఘన స్వాగతం

నవతెలంగాణ-జూలూరుపాడు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న అభ్యర్థిని ఆశీర్వదించాలని సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం కోరారు. మండలంలో ప్రజాసంఘాలు బలపరిచిన భూక్యా వీరభద్రం సోమవారం జూలూరుపాడు మండలంలోని విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలకే పరిమితమైన ప్రభుత్వం ఒక్క నిరుద్యోగికి కూడా ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులు ఆలోచించి ఓటేయాలన్నారు. పోడు భూముల కోసం పోడు పట్టాలు వచ్చేంతవరకు ఎన్నో నిర్బంధనలు ఎదుర్కొని జైళ్లకు వెళ్లి చావుని సైతం



లెక్కచేయకుండా పోరాడినటువంటి ఘనత కేవలం ఎర్రజెండాలదే (సీపీఐ(ఎం)) అని తెలిపారు. మిగిలిన అటువంటి పోడు భూములకు కూడా పట్టాలు ఇచ్చేంతవరకు మీ అందరూ ఆదరిస్తే అసెంబ్లీలో ప్రభుత్వంతో కొట్లాడి పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తామ చెప్పారు. ప్రతి పేదవాడికి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు సీపీఐ(ఎం) జండాను పట్టుకొని పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ స్కీములతో మోసపూరిత హామీలు ఇస్తుందని తెలిపారు. 60 ఏళ్ల పాలల్లో పేదలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రజలు మోసపోవద్దని సూచించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల కోసం తన ఉద్యోగాన్ని సైతం రాజీనామా చేసి ప్రజల కోసం పనిచేస్తున్న వ్యక్తి భూక్య వీరభద్రం అన్నారు. వైరా నియోజకవర్గ పట్ల సమగ్ర అవగాహన ఉన్న వ్యక్తి వీరభద్రమన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపిస్తే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని, భూమిలేని ప్రజలకు భూమి పంచుతామని, డబల్ బెడ్ రూములు ప్రభుత్వ మెడలో వంచి తెస్తామని, ప్రజా సమస్యలు పరిష్కారాన్ని దిశగా పోరాడుతామన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య పేద ప్రజలకు వైద్యం లాంటివి ఉచితంగా అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యాస నరేష్, మండల కమిటీ సభ్యులు నల్లమల్ల చందర్ రావు, లకావత్ శ్రీను, బానోత్ మదు, గార్లపాటి వెంకటి, బానోత్ ఇస్రా నాయక్, మాలోత్ రాములు, ఊడల వెంకటేశ్వర్లు, పెరుమల వెంకటి, గడిదేసి కనకరత్నం, పద్దం సుగుణ, తాటి పద్మ, సీతారాములు, గార్లపాటి పవన్ కుమార్, బోడ అభిమిత్ర, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ముగిసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ

- 136 మంది అభ్యర్థులు 2,001 సెట్ల నామినేషన్లు
- 5 నియోజకవర్గాల్లో 16 నామినేషన్లు తిరస్కరణ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల

నవతెలంగాణ-పాల్వంచ



శాసనసభ ఎన్నికల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ప్రియాంక అలా తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఈ నెల మూడో తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగిన నామినేషన్లు ప్రక్రియ ముగింపు తదుపరి సోమవారం నిర్వహించిన పరిశ్రమంలో 16 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు మొత్తం 136 మంది అభ్యర్థులు 211 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ఈనెల 15వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, తదుపరి తుది జాబితాను ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు. పినపాక నియోజకవర్గంలో 25 నామినేషన్లు దాఖలు కాగా 3 నామినేషన్లు తిరస్కరించారు. 22 మంది అర్హత పొందారు. ఇల్లందు నియోజకవర్గంలో 34 నామినేషన్లకుగాను 4 నామినేషన్లు తిరస్కరించగా 30 మంది అర్హత పొందారు. కొత్తగూడెం నియోజకవర్గంలో 36 నామినేషన్లు దాఖలు కాగా 2 తిరస్కరణకు గురి అయ్యాయి. 34 నామినేషన్లు అర్హత సాధించాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో 23 నామినేషన్లు డాక్టర్ కాగా 2 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 21 నామినేషన్లు అర్హత పొందారు. భద్రాచలం నియోజకవర్గంలో 18 నామినేషన్లకుగాను 5 నామినేషన్లు తిరస్కరణ గురికాగా 13 నామినేషన్లు అర్హత పొందాయి. ఈనెల 15వ తేదీన నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని తర్వాత జాబితాను ప్రకటించినట్లు తెలిపారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-జూలూరుపాడు

జూలూరుపాడు మండలం, వీరభద్రపురం గ్రామానికి చెందిన చందా రమేష్ (32) పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... రమేష్ గత పది సంవత్సరాల క్రితం అనంతారం గ్రామానికి చెందిన నిరోషాను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులు కొన్ని సంవత్సరాలు బాగానే ఉన్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే రమేష్ మద్యానికి బానిసై భార్యాపిల్లలను పట్టించుకోకుండా దుబారాగా తిరుగుతూ, భార్యను ఇబ్బందులకు గురిచేస్తుండగా, గత ఐదు సంవత్సరాల క్రితం భార్య తన పుట్టింటికి వెళ్లి తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్నది. అయితే రమేష్ భార్య పిల్లలు లేని జీవితం తనకొద్దు, చచ్చిపోతా అంటూ చెబుతూ ఉండగా, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మద్యం మానేసి పద్ధతిగా ఉండు అన్ని సర్దుకుంటాయిలే అని ధైర్యం చెబుతుండేవారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి రమేష్ వీరభద్రపురం గ్రామ శివారు గల వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని కుటుంబ సభ్యులకు సమాచారం రాగా, వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రమేష్‌ను జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స కొరకు జాయిన్ చేయించగా, డాక్టర్లు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని, వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించినారు. డాక్టర్ సూచన మేరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా మార్గమధ్యలో తన కుమారుడు మృతి చెందాడని, తన కుమారుడు మృతిపై తనకు అనుమానం లేదని, మృతుడి తండ్రి చందా లక్ష్మీనారాయణ తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు జూలూరుపాడు ఏఎస్ఐ బోయినపల్లి తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ

రామయ్య ప్రతిమను తిరస్కరించిన కేసీఆర్

భద్రాచలం కేసీఆర్ వైఖరిపై విస్తృతంగా నడుస్తున్న చర్చ

నవతెలంగాణ-భద్రాచలం



బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలో జరిగిన ఆశీర్వాద సభలో కేసీఆర్ తీరు భద్రాచలం ప్రజల్లో తీవ్ర నిరాశ నిస్పృహలకు దారితీసింది. సభా ప్రాంగణంపై భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు భద్రాద్రి రామయ్య ప్రతిమను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి ఇవ్వాలనే ప్రయత్నం చేయగా రామయ్య ప్రతిమను ముఖ్యమంత్రి తిరస్కరించడం చర్చనీయాంశమైంది. ఇప్పటికే భద్రాచలం అభివృద్ధిపై వివక్షత చూపడంతో పాటు సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు కూడా ముఖ్యమంత్రి హెూదాలో తీసుక రాకపోవడంతో ముఖ్యమంత్రి పై తీవ్ర ఆగ్రహంతో ఉన్న భద్రాచలం వాసులకు జరిగిన సంఘటన మరింత ఆవేదనకు గురిచేస్తుంది. ఉమ్మడి జిల్లాలో నాలుగు సార్లు ఎన్నికల పర్యటన వచ్చిన ముఖ్యమంత్రి భద్రాచలం బ్రిడ్జి దాటి రాకపోవడంతో ఓట్లు అడగడానికి కూడా రాని ముఖ్యమంత్రికి భద్రాచలం ఓట్లు అవసరమా అని విస్తతంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో రామయ్య ప్రతిమను తిరస్కరించడంతో భద్రాచల పట్టణవాసులు ఆగ్రహం గురైనట్టుగా కనిపిస్తుంది.100 కోట్లు 1000 కోట్లు మాటలు దేవుడే ఎరుగు కనీసం రామయ్య ప్రతిమను కూడా తీసుకోవడానికి కేసీఆర్ సంకోచించడంతో భద్రాచలంలో విస్తృతంగా చర్చ జరుగుతుంది. ఈ ఎన్నికలలో ఎలాగైనా భద్రాచలం గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలన్న పార్టీ కార్యకర్తలలో కెసిఆర్ శైలితో ఎన్నికలలో తీవ్ర నష్టం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా గులాబీ బాస్ భద్రాచలంపై చూపిస్తున్న వివక్షతను వీడి దిద్దుబాటు చర్యలు చేపడతారా లేక ఆయన అహంకార వైఖరితో భద్రాచలం ప్రజలకు మరింత దూరం అవుతారా వేచి చూడాల్సి ఉంది.

నన్ను ఓడించేందుకు కేసీఆర్ కోట్లు పంపిస్తుండు

- ప్రజాబలం ముందు ధనబలం ఓడిపోవడం ఖాయం
- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



నన్ను పాలేరులో ఓడించేందుకు కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డికి కోట్లాది రూపాయలు పంపిస్తున్నాడని, ప్రజా బలం ముందు ధన బలం ఓడిపోవడం ఖాయమని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాజీవ్ గృహ కల్ప, గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ళ గ్రామాల్లో సోమవారం ఆత్మీయ సమ్మేళనాలు, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. మున్నేరు పరిసర ప్రాంత వాసుల సమస్య ఏళ్లుగా ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంతకాలం పట్టించుకోకుండా ఎన్నికలు వస్తున్నాయని హడావుడిగా మున్నేరుకు కాంక్రిట్ వాల్ నిర్మాణం కోసం జీఓ జారీచేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంత వాసుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్‌లో స్థిరపడి ఎన్నికలప్పుడు ఇక్కడికి వచ్చిన వ్యక్తి లోకల్ ఎలా అవుతాడని, ఎన్నికల్లో ఓడిపోగానే మళ్లీ హైదారాబాద్ వెళ్తారని కందాళ ఉపేందర్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. తనగంపాడు గ్రామం నుంచి పలు పార్టీల వారు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్, మద్ది మల్లారెడ్డి, హరినాథ్‌బాబు, బొల్లం వెంకన్న, కుర్మారావు, కొర్లకుంట శ్రీనివాసరావు, మొక్క శేఖర్‌గౌడ్, మద్ది వీరారెడ్డి, తోట చిన్నవెంకటరెడ్డి పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ప్రజలందరూ నా వాళ్లే

- పాలేరు ప్రజల అభిమానం వెలకట్టలేనిది
- బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



ప్రజలకు సేవ చేయడంలో తనకు ఎలాంటి రాజకీయ బేధాలూ ఉండవని, ప్రజలందరూ నావాళ్లే అని భావించి ఏ కష్టం వచ్చినా అందరికీ సాయం చేస్తానని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్, లక్ష్మీ దేవిపల్లి తండా, రఘునాథపాలెం, మంగలి బండ తండా, సుద్ధవాగు తండా, ముజాహిద్ పురం, జల్లేపల్లి, జోగులపాడు, చంద్రుతండా గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను మాటల మనిషిని కాదని, చేతల మనిషినని, తన పనితనం ఏమిటో గత ఐదేళ్ళ కాలంలో చేసిన పనులు చెబుతాయన్నారు. తనది పని చేసే తత్త్వం తప్ప అవాకులు,చవాకులతో ఎదుటివారిని విమర్శించే నైజం కాదని వెల్లడించారు. ఎక్కడి నుంచో ఎవరెవరో వచ్చి ఏవేవో చెబుతారని, అలాంటి వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మండలంలోని గోల్‌తండాకి చెందిన వివిధ పార్టీలకు సంబంధించి సుమారు 22 కుటుంబాలు ఉపేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ప్రచారంలో పాలేరు ఎన్నికల సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు పాల వెంకన్న, రామడుగు రమేష్‌రావు, మురళి, దరావత్ నరేశ్, ఆర్మీ రవి, చామకూరి రాజు, సర్పంచులు భాషబోయిన శైలజ, బోడా మంచా నాయక్, లపంగి రాములు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ నిర్లక్ష్యం

- సమస్యల వలయంగా ఇల్లందు
- సీతారామ ప్రాజెక్టు సీఎం శంకుస్థాపన చేసిన శిలా ఫలకమే ఉంది
- అలుపెరగని పోరాటాల చరిత్ర సీపీఐ(ఎం)కు ఉంది
- రాజకీయ వారసత్వాన్ని కొనసాగిద్దాం
- సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పోతినేని, కనకయ్య, శ్రీనివాస్, నున్నా

నవతెలంగాణ-ఇల్లందు



దశాబ్దాలుగా ఇల్లందు సమస్యల వలయంలో ఉందని అన్ని రంగాల్లో నిర్లక్షం కొట్టోచ్చినట్లు కనపడుతోందని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరరావు, అన్నవరపు కనకయ్య, సాధుల శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఏలూరి భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వందల కోట్లతో నియోజవర్గాన్ని అభివృద్ధి చేశామని గత ఎంఎల్ఏలు, ప్రస్తుత అభ్యర్థులు కోరం, హరిప్రియ అంటున్నారని తెలిపారు. రోడ్లు, డివైడర్లు, మొక్కలే అభివృద్ధిని అంటున్నారని ఇది సరికాదన్నారు. ముఖ్యమైన సమస్యలు ఎన్నో దశాబ్దాలుగా ఉన్నాయన్నారు. 2016లో రోళ్ళపాడు వచ్చిన సందర్భంగా సీఎం కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గానికి నీరందించే ప్రాజెక్టు ఏడు సంవత్సరాలైనా అతిగతీ లేదన్నారు. శిలా ఫలకమే అలా మిగిలిపోయిందన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ ఇల్లందు సభకు వచ్చిన సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ హరిప్రియ మళ్ళీ సమస్య దృష్టికి తేవాల్సి వచ్చిందన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రం ఇవ్వకపోతే తామే నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి కేంద్రం అడ్డుకుంటోందని సాకులు చెబుతున్నారని అన్నారు. గత ఎన్నికల సందర్భంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ప్యాసింజర్ రైలు హామీ నెరవేర్చలేదన్నారు. బొగ్గుబావులు అంతరిస్తున్నా జనాభా తగ్గుతున్నా ఉపాధి పరిశ్రమల ఊసేలేదన్నారు. విభజన హామీలు తుంగలో తొక్కిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనన్నారు. బీజిపిని రాష్ట్రంలో ఓడించడమే లక్ష్యమన్నారు.

ఉద్యమాలు చేసిన ఘతన సిపిఎందే

రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలలో ఉద్యమాలు చేసి సమస్యలు సాధించిన ఘనత సీపీఐ(ఎం)దేనన్నారు. జిల్లాలో సమగ్ర నీటి పథకాలు, అనేక ప్రాజెక్టులు, ఎస్సీ, ఎస్టి సబ్‌ప్లాన్, బయ్యారం ఉక్కు పరిశ్రమ, పోడు భూములు, ఇండ్ల స్థలాలు, కాంట్రాక్టు, ఆశాలు, అంగన్‌వాడీలు ఇలా స్కీం వర్కర్ల వేతనాల సమస్యలపై పాద, సైకిల్ యాత్రలు, నిరహార దీక్షలు చేసిన అలుపెరగని పోరాటాలు చేసిన ఘతన తమదే అన్నారు.

సుత్తీ కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయండి

కమ్యూనిస్టులను ఆదరించిన చరిత్ర ఇల్లందుకు ఉందన్నారు. 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితె 10సార్లు కమ్యూనిస్టులు విజయం సాధించారని అన్నారు. 1952 నుండి కమ్యూనిస్టులను ఆదరించిన చరిత్ర ఉందన్నారు. రాజకీయ వారసత్వాన్ని కొనసాగిద్దామన్నారు. ఎందరో త్యాగధనులకు నిలయమన్నారు. ప్రజాస్వామ్యానికే వన్నెతెచ్చి సమస్యల సాధనకు కృషి చేసిన నియోజవర్గానికి చెందిన సీపీఐ(ఎం) నేత కేఎల్ నర్సిహారావు లాంటివారు మట్టిలో మాణిక్యమన్నారు. ప్రస్తుత కార్పోరేట్ రాజకీయాలతో రాష్ట్రం డబ్బు, మద్యంతో భ్రష్టుపట్టి పోయిందన్నారు. ఎంతో ఉద్యమ చరిత్ర, ప్రజా మన్ననలు పొందిన కామేపల్లి మండలానికి చెందిన దుగ్గి కృష్ణను గెలిపించాలన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని సుత్తీ కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నియోజవర్గ మహబూ బాబాద్, కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు మండా రాజన్న, అబ్దుల్ నబి పాల్గొన్నారు.

అమ్ముడుపోయేవాళ్లు వద్దు.. పోరాడేవాళ్లు కావాలి..

- సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంకు పేదల నీరాజనం

నవతెలంగాణ-కారేపల్లి



సమస్యలు పరిష్కారిస్తారని ఓట్లు వేస్తే మనం వేసిన ఓట్లను టోకుగా అమ్మకానికి పెడ్తుంద్రు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలంలో సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. పాటిమీదిగుంపులో ప్రారంభమైన ప్రచారం బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, రేలకాయలపల్లి, మాణిక్యారం, ఎర్రబోడు, గాదెపాడు, సీతారాంపురం, ఉసిరికాయపల్లి, బాగ్యనగర్‌తండా, కారేపల్లిలోలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పేదలు భూక్యా వీరభద్రంకు నీరాజనం పట్టారు. ప్రతి గ్రామంలో ఎదురేగి పూలు చల్లుతూ, హారతులు ఇస్తూ స్వాగతం ఫలికారు. ఈసంధర్బంగా జరిగిన సమావేశాల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల సమస్యలు అసెంబ్లీలో లెవనెత్తి పరిష్కరిస్తారని అశిస్తే వైరా నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు అమ్ముడు పోతూ ఓటు విలువను దిగజార్చుతున్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు ఎంతో నష్టపోతున్నారన్నారు. పత్తి, మిర్చి రోగాలు భారిన పడి రైతులు అప్పుల పాలతున్నారని, పంటలు కాపాడటానికి ప్రభుత్వం వద్ద ప్రణాళిక లేక పోవటం విచారకరమన్నారు. పంటలపై పరిశోధనలు లేవని, పంటలు పోయిరైతులు దిక్కుతోచకుండా ఉన్న పట్టించుకునే నాధుడు లేడన్నారు. రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీళ్లిచ్చామని కేసీఆర్ చెప్పుతున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో అదనంగా ఒక ఎకరాకైన నీళు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మంను సస్యశ్యామలం చేసే సీతారామప్రాజెక్టు పేరుతో ఊరిస్తున్నారు. తప్ప ప్రాజెక్టును పనులు సాగటం లేదన్నారు. 2003లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి దుమ్ముగూడెంలో ప్రాజెక్టుపై పోరాడిన ఫలితంగా 2005 డిసెంబర్ 31న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారని తర్వాత దాని ఊసే లేదన్నారు. సీఎం కేసీఆర్ దానిని పేరు మార్చి సీతారామ ప్రాజెక్టు అంటూ చేపట్టినా పనులు సాగటం లేదన్నారు. వైరా అభ్యర్ధి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పోడుపై హక్కు చట్టం తెచ్చింది సీపీఎం అని, అవి పేదలకు అందేలా పోరాటాలు చేస్తుంది సీపీఎం అని అన్నారు. సీపీఎం పోడురైతులను చేరదీసి పోరాటాలు చేసిన ఫలితంగా హక్కుపత్రాలు దక్కాయని, హక్కులున్నా సాగుచేయటానికి పోరాటాలు చేయల్సి ఉంటుందన్నారు. ఇంకా చాలా మందికి గిరిజనులు, గిరజనేతరులు హక్కుల దక్కాల్సి ఉందన్నారు. పోడు పోరాటంలో ప్రభుత్వం తనను హత్యచేయటానికి యత్నం చేసినా పోడు పేదలకు దక్కాలలని పోరాటం వీడలేదన్నారు. పేదల గళం చట్ట సభలలో వినపడాలంటే సీపీఎంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, ఐద్వా నేత మెరుగు రమణ, సీపీఎం నాయకులు వజ్జా రామారావు, దారావత్ సైదులు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, మాలోత్ రాంకోటి, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వరలక్ష్మి, మోకాళ్ల కౌసల్య, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సింబల్‌తో ముగ్గులు వేసి ఎన్నికల ప్రచారం

వైరాటౌన్ : సీపీఐ(ఎం)కి ఓట్లు వేసి మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత విజ్ఞప్తి చేశారు. దీపావళి రోజున సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ సింబల్‌తో ముగ్గులు వేసి వినూత్నంగా ప్రచారం చేశారు. ఒకవైపు సిపిఐ(ఎం)కి ఓట్లు వేయాలని, మరోవైపు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ సుత్తికొండవలి నక్షత్రం సింబల్‌తో గుడిమెట్ల రజిత వేసిన ముగ్గు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నది, పలువురి ప్రశంసలు అందుకున్నది.

నవతెలంగాణ 09
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

పోతున్నారు... వస్తున్నారు...

పువ్వాడ సతీమణి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్ సతీమణి వసంతలక్ష్మి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం నగర ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసిన ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్‌కే తమ ఓటు వేసి మళ్ళీ గెలిపించి.. హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శీలంశెట్టి రమ, కొల్లు పద్మ, సుజాత రెడ్డి, పబ్బ చంద్రిక, బిఆర్ఎస్వి నాయకులు పాషా, కొలనుపాక రమాదేవి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

15న వైరా మండలంలో సిపిఐ(ఎం) ప్రచారం

నవతెలంగాణ-వైరాటౌన్

సిపిఐ(ఎం) పార్టీ వైరా నియోజకవర్గం అభ్యర్థి కామ్రేడ్ భూక్యా వీరభద్రం ఎన్నికల ప్రచారం వైరా మండలంలో 15వ తేదీ బుధవారం రోజున ఉంటుందని వైరా రూరల్ మండలం కార్యదర్శి తోట నాగేశ్వరరావు తెలిపారు. 15వ తేదీన బుధవారం ఉదయం 7 గంటలకు జింకలగూడెం, 8 గంటలకు రెబ్బవరం, 9 గంటలకు కొండకోడిమ, 10 గంటలకు ఖానాపురం, 11 గంటలకు గొల్లపూడి, 12 గంటలకు పాలడుగు, సాయంత్రం 4 గంటలకు వల్లాపురం, 5 గంటలకు అష్టగుర్తి, 6 గంటలకు గొల్లెనపాడు గ్రామంలో ప్రచారం ఉంటుందని తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, శాఖా సభ్యులు, సామనుభూతిపరులు అందరూ తప్పకుండా ప్రచారంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కమల్ రాజు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో మధిర ని యోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లింగాల కమల్ రాజు గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.మండల కేంద్ర మైన ఎర్రుపాలెంలో పార్టీ శ్రేణులతో కలిసి కారు గుర్తుపై మీ అ మూల్యమైన ఓటు వేసి కమల్ రాజ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, గ్రామ పంచాయతీ సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్వలి, చిన్నం రాము, హుస్సేన్, బాబుషా, సరోజిని, దేవరకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

సింగు సుశీల మృతికి తుమ్మల సంతాపం

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని రాపర్తి నగర్‌లో మరణించిన సీపీఐ సీనియర్ నాయకులు సింగు నర్సింహారావు భార్య సింగు సుశీల మృతదేహానికి మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళి, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, శెట్టి రంగారావు, కొత్త సీతారాములు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)సానుభూతిపరులు మద్ది చిన్నప్ప మృతి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం వల్లాపురం గ్రామంలో సిపిఐ(ఎం) సానుభూతిపరులు మద్ది చిన్నప్ప(65)కు బోనకల్ క్రాస్ రోడ్ పెట్రోల్ బంక్ దగ్గర ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. సోమవారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, తుము సుధాకర్‌లు మద్ది చిన్నప్ప భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. వీరితోపాటు సిపిఐ(ఎం) నాయకులు గుత్తా రాఘవులు, గ్రామ శాఖ సభ్యులు గొర్రెముచ్చు నవీన్, గొర్రెముచ్చు జయపాల్, గొర్రెముచ్చు కనకయ్య తదితరులు నివాళులర్పించారు.

నేడు పాలడుగు భాస్కర్ ప్రచార కార్యక్రమం

నవతెలంగాణ-చింతకాని

మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వందనం, కొదుమూరు, రాఘవాపురం, లచ్చగూడెం, నరసింహాపురం, చింతకాని, నేరడ, నాగిలిగొండ, ప్రొద్దుటూరు గ్రామాల్లో మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ మంగళవారం ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవ తెలంగాణ-ఎర్రుపాలెం

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో పేదలకు మేలు జరుగుతుందని గ్రామ పంచాయతీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యన్నం పిచ్చిరెడ్డి, అవులూరి రాజా, నాయకులు వేమిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మణ్, రవి, శీలం ఉమామహేశ్వరి, తల్లపరెడ్డి రామిరెడ్డి, ప్రసాదు, మిద్దె వెంకటేశ్వర్లు, మోక్షం, పెద్దమళ్ళ మోహన్‌రావు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో చేరికల హైడ్రామా

నవతెలంగాణ-కారేపల్లి

ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది రాజకీయాలు వేడుక్కుతుండటంతో కారేపల్లి మండలంలో ప్రస్తుతం చేరికల హైడ్రామా నడుస్తుంది. ఉదయం కాంగ్రెస్‌లో చేరుతున్న ప్రజాప్రతినిధులు...సాయంత్రం కల్లా తిరిగి సొంతగూటికి చేరుకుంటూ రాజకీయాన్ని రక్తికట్టిస్తున్నారు. కారేపల్లి మండలానికి చెందిన 12 మంది సర్పంచ్‌లు, ఇద్దరు ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి ఆదివారం ఖమ్మంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ సభ్యులు పొట్ట నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండలఅధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈసందర్భంగా మండల ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌లో ఇమడలేక కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు.

తిరిగి బీఆర్ఎస్ గూటికి నలుగురు సర్పంచ్‌లు

కాంగ్రెస్ పార్టీలో సొసైటీ చైర్మన్, 12 మంది సర్పంచ్‌లు, ఇద్దరు ఎంపీటీసీ, మాజీ ప్రజాప్రతినిధులు చేరి బీఆర్ఎస్ షాక్ ఇవ్వటంతో తెరుకున్న ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులకు కౌన్సిలింగ్ ఇస్తూ ఒత్తిడి తెచ్చారు. దీంతో మంగళితండా, నానునగర్, చింతలతండా, చిన్నమడెంపల్లి సర్పంచ్‌లు తిరిగి బీఆర్ఎస్ చేరుతున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సమక్షంలో ప్రకటించారు.

ప్రజలను మోసం చేయటం బీఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య

కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి భట్టి

నవతెలంగాణ - బోనకల్



ప్రజలను మోసం చేయడం బీఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. మండల పరిధిలోని మోటమర్రి, రాయన్నపేట, ఆళ్లపాడు, గోవిందాపురం ఏ, కలకోట గ్రామాలలో మల్లు భట్టి విక్రమార్క సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మల్లు బట్టి విక్రమార్కకు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు ఎక్కడివని ప్రశ్నించడానికి కేసీఆర్, కేటీఆర్‌కు బుద్దుండాలన్నారు. కాంగ్రెస్ హామీల అమలుకు నిధులు లేకుంటే బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేయడానికి నిధులు ఎక్కడి నుంచి వస్తాయని ఆయన ప్రశ్నించారు. ఎవరిని మోసం చేస్తారు? ఇంకెంతకాలం ప్రజలను మభ్యపెడతారని ఆయన ప్రశ్నించారు. సభలో టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు బోనకల్ మండల కార్యదర్శి యంగళ ఆనందరావు కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అమరేసి ప్రమీల, ఆ పార్టీ నాయకులు సర్పంచులు బుక్య సైదా నాయక్, చిలక వెంకటేశ్వర్లు, భాగం శ్రీనివాసరావు, తోటకూర వెంకటేశ్వర్లరావు, పారా వెంకట మోహన్‌రావు, మారుపల్లి ప్రేమ్‌కుమార్ కందుల పాపారావు, సిపిఐ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లు నందిని ప్రచారం

మధిర : మధిర మున్సిపాలిటీ పరిధిలోని 19 డివిజన్లో బంజారా కాలనీలో సోమవారం మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. మల్లు భట్టి విక్రమార్కకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

ఖమ్మం చరిత్రలో ఇంత అభివృద్ధి మునుపెన్నడూ జరగలేదు

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం చరిత్రలో ఇంత అభివృద్ధి మునుపెన్నడూ ఎప్పుడూ జరగలేదని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని ఎన్నికల ప్రచారంలో 9వ డివిజన్‌లో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ డివిజన్ రోడ్ షో నిర్వహించారు. రోటరీ నగర్‌లోని శ్రీ రాజ రాజేశ్వరీ అమ్మవారి ఆలయంలో పువ్వాడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, డివిజన్ అధ్యక్షుడు పాషా, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, సరిపుడి సతీష్, వల్లభనేని రామారావు, మారగాని సుదర్సన్, జాబిశెట్టి శ్రీనివాస్, వంగవీటి శ్రీనివాస రావు, షకీల్ పాషా, చారి, కౌశిక్, షేక్ షకీన, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు చేకూరి కిషోర్ బాబు మృతి

నవతెలంగాణ-మధిర

మధిర టౌన్ మున్సిపాలిటీ ఇల్లందులపాడు వాస్తవ్యులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చేకూరి కిషోర్ బాబు (80) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని తదితరులు సందర్శించి నివాళ్లర్పించారు.

25 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి ఈనెల 3నుంచి 10వ తేదీ వరకు వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి 41 నామినేషన్లను ఎన్నికల అధికారులు స్వీకరించారు. సోమవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోకచక్రవర్తి నేతృత్వంలో దాఖలైన నామినేషన్లను పరిశీలించారు. 6 నామినేషన్ పత్రాలను అధికారులు రిజెక్ట్ చేయగా 35 పత్రాలను ఆమోదించారు. అయితే 28 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా అందులో ముగ్గురు అభ్యర్థులు తిరస్కరణకు గురికాగా 25 మంది అభ్యర్థుల నామినేషన్ల ఎన్నికల అధికారులు ఆమోదించారు. ప్రస్తుతం 25మంది అభ్యర్థులకు సంబంధించి 35 నామినేషన్లు ఆమోదం పొందినట్లు అధికారులు తెలిపారు. 15న నామినేషన్ల ఉప సంహరణ కార్యక్రమం అనంతరం సాయంత్రం కల్లా సత్తుపల్లి బరిలో ఎంతమంది అభ్యర్థులు ఉంటారనే విషయం తెలనుంది.

కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా ? కాంగ్రెస్ కావాలా?

రైతులు ఆలోచించాలి: బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజు

నవతెలంగాణ - బోనకల్



రైతులకు 24 గంటల పాటు ఉచితంగా కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదంటున్న కాంగ్రెస్ కావాలా రైతుల ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు రైతులను కోరారు. కాంగ్రెస్‌కు రోజురోజుకు ఆదరణ తగ్గుతుందని, ప్రజల్లో బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన వస్తుందని మధిరలో బీఆర్ఎస్ జెండా ఎగరటం ఖాయమని అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమల్ రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వ్యవసాయం మీద అవగాహన లేదని ఆ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలే అందుకు నిదర్శనం అన్నారు. వ్యవసాయానికి మూడు గంటలు విద్యుత్ ఇస్తామని చెప్పడమే అందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే క్రాప్ హాలిడే రోజులు మరల వస్తాయన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున్ రావు, బోనకల్ సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వర్లరావు, బంధం శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు మాజీ సొసైటీ అధ్యక్షులు కొండపనేని సుధాకర్ రావు మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ ఆ పార్టీ నాయకులు మోదుగుల నాగేశ్వరరావు, చావా హనుమంతరావు, రేగళ్ల వీరయ్య, నిమ్మతోట రవి, తెల్లూరి రమేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం

కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు అభ్యర్థించారు. బోనకల్ మండలంలోని బోనకల్, ఆళ్ళపాడు, గోవిందాపురం (ఏ) రాయన్నపేట మోటమర్రి బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి లింగాల కమల్ రాజు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనకల్ మండలం మొత్తం ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి అండగా నిలవాలని ఆయన కోరారు.

ఉపాధి కూలీలను పనులకు దూరం చేయాలని మోడీ ప్రభుత్వం కుట్ర

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కూలీలను ఉపాధి పనులకు దూరం చేసే కుట్ర చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం రామారావుపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధిని కార్మికులకు లేకుండా చేయాలని చూస్తుందన్నారు. అదే విధంగా బిఆర్ఎస్, బిజెపికి అనుకూలంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఎనాడు ఉపాధి పని గురించి నోరు మెదపలేదని అందుకోసం భద్రాచలం నియోజకవర్గంలో సిపిఐ(ఎం) అభ్యర్థి



కారం పుల్లయ్యని గెలిపించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలన్నారు. భద్రాచలం ఎమ్మెల్యేగా పోదెం వీరయ్య 2018లో గెలిచిన తర్వాత ఒక్క గ్రామానికి కూడా ఈ 5 సంవత్సరాల కాలంలో సందర్శించలేదన్నారు. తెల్లం వెంకట్రావు రెండు సార్లు ఓడి ప్రజాక్షేత్రంలో ఉండలేదని మరల ఓట్లు కోసం వచ్చాడు.. తప్ప పది సంవత్సరాలలో మా ప్రాంతానికి రాలేదు అని ప్రజలు చెప్పుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి డబ్బులు పంచితే తీసుకొని సిపిఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేస్తామని గ్రామాల ప్రజలు చెబుతున్నారు. నేను తిరిగిన గ్రామాలలో ఏ ఒక్క గ్రామానికి కూడా వీళ్ళిద్దరూ రాలేదని ఇప్పుడు ఓట్లు కోసం వస్తున్నారని తెలిపారు. బండారు గుడెం, వైట్ నాగారం, సింగారం, ఎన్ లక్ష్మీ పురం, మారేడుబాక, తూరుబాక, చిలకదంతేనం, నరసాపురం, సీతారాంపురం దంతనం డబ్బు రేగుబల్లి, కె. రేగుబల్లి, నడికుడి గ్రామాల ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేద్దామని ప్రజల పక్షాన నిలబడి మాట్లాడే సిపిఐ (ఎం)ని గెలిపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ష చిన్నారావు, సోడే శ్రీను, వీరస్వామి, బాబురావు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యకు ఘనస్వాగతం

- ప్రచారంలో దూకుడు పెంచిన సిపిఐ(ఎం) పార్టీ శ్రేణులు
- అడుగు అడుగునా ఘన స్వాగతం పలుకుతున్న గిరిజన పల్లెలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఈ నెల 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న కారం పుల్లయ్య ప్రచారంలో దూసుకుపోతున్నాడు. సోమవారం తన స్వగ్రామమైన మారాయిగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు డప్పు చప్పులతో సాంప్రదాయ నృత్యాలతో, నుదిటిన తిలకం దిద్ది పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ముందు కారం పుల్లయ్య ఆదివాసీల ఇలవేల్పు రెండవ మేడారంగా ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవరబాలలు సోడి అచ్చమ్మ, శాంతమ్మలు ప్రత్యేక దీవెనలు అందజేశారు. అనంతరం తల్లి దండ్రుల దీవెనలు తీసుకుని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రచార సభలో పుల్లయ్య మాట్లాడారు. నేను మీ ప్రాంతంలో పేద గిరిజన కుటుంబం నుండి వచ్చిన బిడ్డగా గత పది ఏళ్లుగా క్రియాశీల రాజకీయాల్లో ఉంటూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ పార్టీ పిలుపు మేరకు పోడు భూములకు పట్టాలు, తునికి ఆకు బోనస్ ఇప్పించడంలో ముందుండి పోరాటాలు నిర్వహించానని తెలిపారు. ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఈ ప్రాంత సమస్యలు పట్టని నాయకులు అన్నారు. పార్టీలో పూర్తి కాలపు కార్యకర్తగా ఉన్న నాకు ఈ నెల 30 వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం పై ఓట్లు వేసి గెలిపిస్తే చట్ట సభలో పోడు కొట్టి సాగుచేస్తున్న ప్రతి పేద గిరిజనులకు హక్కు పత్రాలు, విద్య, వైద్యం, రహదారులు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి రవికుమార్, నాయకులు బొల్లి సూర్యచందర్‌రావు, మర్మం చంద్రయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బి.రమేష్, సోయం జోగారావు, మారాయిగూడెం గ్రామపంచాయితీ సర్పంచ్ తొడం తిరుపతిరావు, రేసు వీరస్వామి, కూరం వీరభద్రం, యలమంచి శ్రీనివాసరావు, బొల్లి సత్యనారాయణ, కుమ్మరికుంట్ల సాంబశివరావు, కొమరం చంటి, నాగమణి, మర్మం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నేత బాసుదేవ్ ఆచార్య అనారోగ్యంతో మృతి

- ఆయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటు
- ఎస్సీసీకేఎస్-సీఐటీయూ

నవతెలంగాణ-కొత్తగూడెం

కార్మికోద్యమ నేత, సీఐటీయూ అలిండియా నాయకులు, ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసీ డబ్ల్యూఎఫ్) అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బాసుదేవ్ ఆచార్య (81) సోమవారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో మృతి చెందారు. వారికి కుమారుడు వెంకట్, ఇద్దరు కూతుర్లు జయశ్రీ, తనుశ్రీ ఉన్నారు. ఆయన సతీమణి రాజలక్ష్మి ఆచార్య గత నెల అక్టోబర్ 10న అనారోగ్యంతో మరణించారు. బాసుదేవ్ ఆచార్య మృతికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఎస్సీసీకేఎస్) తెలంగాణ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (టీఆర్‌సీసీడబ్ల్యూయూ) సంతాపాన్ని ప్రకటిస్తుందని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తుందని యూనియన్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు ప్రకటనలో తెలిపారు. కామ్రేడ్ వాసుదేవ



ఆచార్య మృతి భారత కార్మికో ద్యమానికి తీరనిలోటన్నారు. బెంగాల్ ప్రజలు, కార్మికులు బాసుదా అని ప్రేమగా పిలుచుకునే కామ్రేడ్ బాసుదేవ్ ఆచార్య 1942 జూలై 11న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని పురిలియ జిల్లా బెరో గ్రామంలో జన్మించారు. బాసుదేవ్ ఆచార్య తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేశారు. 1989 నుండి 2014 వరకు 7 సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి సేవలందించారు. అనేక కార్మిక పోరాటాలను, కార్మికోద్యమాలను నిర్మించారు. పార్లమెంటు సభ్యుడుగా, రైల్వే పార్లమెంటు స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలను నిర్వహించారు. రైల్వేలో హాకర్స్‌గా, హమాలీలగా పనిచేస్తున్న లక్షలాది మంది అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారు. బొగ్గు రంగంలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించారు. ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసీడబ్ల్యూఎఫ్) అధ్యక్షుడిగా నేడు బొగ్గు రంగంలో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలను సాధించడంలో, కాంట్రాక్ట్ కార్మికుల ప్రత్యేక



వేతనాలను నిర్ణయించడంలో తన వంతు కృషిని చేశారు. బొగ్గు బ్లాకుల ప్రైవేట్‌కి వ్యతిరేకంగా, నిర్వాసితుల సమస్యల మీద అనేక పోరాటాల నిర్వహించారు. ఆయన పెద్ద నాయకుడిగా వున్నా, పార్లమెంటు సభ్యుడిగా వున్నా అతి నిరాడంబరంగా సామాన్యమైన జీవితం గడిపాడు. నిరంతరం సామాన్యుడిగా కార్మికులలో కలిసి వుండేవాడు. ఏ మాత్రం అహం, గర్వంలేని నాయకుడు. 1970లో సిఐటియు ఏర్పడిన నాటినుండి నేటి వరకు వివిధ స్థాయిలలో బాధ్యతలు నిర్వహించారు. అనేక సంఘాలను, పోరాటాలను నిర్మించారు. సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు)ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడిగా 2020 వారకు పనిచేసారు. ప్రస్తుతం సిఐటియు ఆల్ ఇండియా కార్యవర్గ శాశ్వత ఆహ్వానితుడిగా, ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసీడబ్ల్యూఎఫ్) అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఆయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటని మధు పేర్కొన్నారు.

ప్రజల కోసం పని చేసే వారిని గెలిపించండి

- సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి

నవతెలంగాణ-కల్లూరు

నిత్యం ప్రజల మధ్య ఉండి, ప్రజా సమస్యల కోసం పోరాడే సీపీఐ(ఎం) పార్టీకి ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం. మండలంలోని లింగాల, చెన్నూరు, యజ్ఞ నారాయణపురం, పెద్ద కోరుకొండి తాళ్లూరు వెంకటాపురం తదితర గ్రామాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల గ్రామంలోని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు మట్టూరు భద్రయ్య, చెరుకూరు శంకర్రావు, తదితర గృహాలకు వెళ్లి ఓటర్ల సమస్యలు అడిగి తెలుసుకుని పరామర్శించి సీపీఐ(ఎం)కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాలకు కూడాలో జరిగిన సమావేశాల్లో మాచర్ల భారతి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలి వదిలేస్తుందని, ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలన్నీ గారడీ మాటలేనని ఆ మాటలకు ఓట్లేసి మోసపోవద్దని కోరారు. శ్రమజీవుల కోసం పోరాడే సత్తా సిపిఎం కి ఉందని తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, జిల్లా నాయకులు మాచర్ల గోపాల్, మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వర రావు, నాయకులు తన్నీరు క్రిష్ణార్జునరావు, సామినేని హనుమంతరావు, వీరభద్రం, బట్టు నరసింహారావు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో మెజారిటీ ఉన్న బీజేపీ వర్గీకరణ బిల్లు ఎందుకు పెట్టలేదు?

- మాదిగల ఓట్ల కోసమే మోడీ మొసలి కన్నీరు
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మాదిగల విశ్వరూప మహాసభకు హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్లగా దేశంలో అధికారం వెలగబెడుతూ ఎందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టలేదని కేవలం మాదిగల ఓట్లపై ప్రేమతో కమిటీ పేరుతో కాలయాపన చేయడానికి తద్వారా ఓట్లు దండుకోవడానికి మోడీ మోసపు వాగ్దానాలు చేశాడని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు ఒక ప్రకటన లో ఆరోపించారు. మాదిగలను మనువాదం వైపు నడిపించడానికి మందకృష్ణ మాదిగను ఒక పావుగా వాడుకొని బీజేపీ మాదిగలను బలిపీఠం పెట్టిందన్నారు. బీజేపీ పదేండ్ల పాలనలోనే నాటికి 85 శాతం ప్రైవేట్ పరం అయిందని గుర్తు చేశారు. 2018లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయడానికి సుప్రీంకోర్టు ద్వారా తీర్పు తెప్పించిన ఘనత బిజెపి దేనన్నారు. పోరాట పటిమ గల మాదిగలను కట్టు బానిసలుగా మార్చాలన్నారు. మాదిగల ఆత్మగౌరవాన్ని ఎవరికి తాకట్టు పెట్టొద్దని హక్కుల కోసం పోరాటమే మార్గం తప్ప మనువాద పాలకుల పంచన చేరడం సరికాదన్నారు. బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని దళితుల హక్కులను రక్షించుకోవాలన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు తెలియజేయాలి

- సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సతేంద్ర సింగ్

నవతెలంగాణ-ఖమ్మం

అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే తనకు తెలియజేయాలని సత్తుపల్లి నియోజకవర్గ సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సతేంద్ర సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సత్తుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అదే విధంగా ఫోన్ నెంబర్ 93985 59986 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... సింగరేణి బాధితుల సమస్యలపై దృష్టి సారిస్తాం

- సత్తుపల్లి కాంగ్రెస్‌లో ఇక గ్రూపుల్లేవ్
- జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

నవతెలంగాణ-సత్తుపల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సింగరేణి బాధితుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు రావి నాగేశ్వరరావు గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దయానంద్ మాట్లాడారు. సత్తుపల్లి కాంగ్రెస్‌లో గ్రూపులేవన్నారు. ఆయా గ్రూపుల నాయకులంతా కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి వెళ్లారన్నారు. పార్టీ మారిన నాయకులను కార్యకర్తలు అనుసరించలేదని, ఇకనుంచి ఒకే కాంగ్రెస్సే, అందరిది ఒకే గొడుగన్నారు. ఆరు గ్యారంటీలు కాంగ్రెస్‌ను అందలం ఎక్కించడం ఖాయమన్నారు. చేతిగుర్తుపై ఓట్లేసి డాక్టర్ రాగమయిని గెలిపించాలని దయానంద్ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, కొత్తూరు ప్రభాకరరావు, చల్లగుళ్ల నరసింహారావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఇమ్మనేని ప్రసాద్ పాల్గొన్నారు.



చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలి

- కలెక్టర్ వి.పి. గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం

చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ పుట్టకోట క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. వాహనాల తనిఖీని, తనిఖీల రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రభుత్వ, పోలీస్ వాహనాలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అంబులెన్స్ ల తనిఖీలు ఖచ్చితంగా చేయాలన్నారు. ఎస్ఎస్టి టీముల తనిఖీల వివరాలు అడిగి తెలుసుకున్నారు.